జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

**8 నుంచి రవాణాకు అనుమతులు**

**ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ,మార్చి 1(ప్రజాజ్యోతి): గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన

మిగతా1 2లో..

## విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

- రంగారెడ్డి జిల్లాకు అన్యాయం మాత్రం చేయొద్దు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్,మార్చి 1(ప్రజాజ్యోతి): కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 02 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 358 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:33 AM , సూర్యాస్తమయం : 06:29 PM.దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# సజీవసమాధి..

## మట్టి దిబ్బకింద నలుగురు.. టన్నెల్ బోర్ కింద మరో నలుగురు!

- ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది మృతి
- భౌతికకాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి
- సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



దోమలపెంట,మార్చి 1(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న

మిగతా 12లో..



# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్పటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు.

హైదరాబాద్,మార్చి 1(ప్రజాజ్యోతి): ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు

మిగతా 2లో..

## మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

**పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ**

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**

**మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు**

**8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సీఎం రేవంత్**

హైదరాబాద్,మార్చి 1 (ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందించబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

**హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు**

**అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు**

**సీఎం రేవంత్‌రెడ్డిపై కిషన్‌రెడ్డి ఘాటు విమర్శలు**



హైదరాబాద్,మార్చి 1(ప్రజాజ్యోతి): ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని

మిగతా 2లో..

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

11న ముగియనున్న ఉత్సవాలు



యాదగిరిగుట్ట,మార్చి 1(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు

మిగతా 12లో..

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్

- పార్టీ నియమాలు పాటించనందుకు పార్టీ నుంచి సస్పెండ్
- ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి
- ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్,మార్చి 1(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్

మిగతా 12లో..







# సంపాదకీయం

## అశాస్త్రీయ విభజన.. కేంద్రం చోద్యం !

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళ్లలో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్ల నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించు కోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్‌ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళికలు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొచ్చి సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుంటున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయాలు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచాయతీ తప్పడం లేదు. 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ-తెలంగాణలు పంచు కోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం.ఇటీవల నెలరోజుల వ్యవధిలో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది కెఆర్‌ఎంబి. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్లపాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్‌ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్‌ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

## మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి..**

మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది. మహిళలపై వరాలు కురిపించనున్నది. మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభించనున్నది. మొదటి విడతలో 50 బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు.



మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నది. 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన చేయనున్నారు. ధీరా మహిళా శక్తి 2025 విడుదల చేయనుంది ప్రభుత్వం. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల భర్తీకి సంబంధించి నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నారు. మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి..**

మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం.

నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్‌ఆర్‌ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు



చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బ్జడెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్పుందా అని అన్నారు. ÷యోజక వర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.

## విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్ర జనాభాలో సగం జనాభా.. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారని తెలిపారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేడన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదు అనుకుంటే.. తన స్థానంలో ఎవరిని గెలిపించమంటే వాళ్లను గెలిపిస్తానని ప్రకటించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు



కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లు అని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఇక పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి.. కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టడం సరైంది కాదని హితవు పలికారు. కనీసం పదేండ్లు కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే రాజీనామా చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఉండాలని చెప్పారు. సామాజిక సమీకరణాలు అడ్డొస్తే తాను రాజీనామా చేసి.. ఎవరినైనా గెలిపిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేయొద్దని కోరారు. పార్టీలోకి ఎవరైనా వస్తే గౌరవం ఇవ్వాలని.. పదవులు కాదన్నారు.

## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

**మొదటిపేజీ తరువాయి..**

కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై



ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**మొదటిపేజీ తరువాయి..**

పిలవాలి' అని సీఎం ఆదేశించారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

**మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు**

**తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు**

**ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై దాడిచేయడమా..?**

**బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులుడం హేయం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్,మార్చి 1(ప్రజాజ్యోతి): త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న



అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమిషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

• ఎంపీడీవో సుధాకర్ రెడ్డి



**జైనూర్, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై ఉద్యోగులతో ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల వారీగా జరిగిన పనులు నర్సరీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేషంలో మూడు నెలలు కూలీలు ఇళ్లలో ఉంటారని ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 100 పైగా కూలీలకు ప్రతిరోజు ఉపాధి హామీ పని కల్పించాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిరక్షించి ఇచ్చిన మొక్కల పెంపక లక్ష్యాలను పూర్తి చేయాలని, జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతి కూలికి కూలి పని కల్పించే విధంగా టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని ఆయన కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని నర్సరీలపై దృష్టి సారించి నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంపకంలో మొక్కలు మొలవకుంటే నారు పెట్టి మొక్కలు మొలిచేలా కృషి చేయాలని అన్నారు. తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మోహన్, ఈజీఎస్ ఏపీవో నగేష్, ఈసీ అంకుష్, టెక్నికల్ అసిస్టెంట్లు రాజలింగు, గులాబ్ సింగ్, సురేందర్ గౌడ్, లింగేశ్వర్, వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆత్రం రాజు ఆత్రం రవీందర్ నాయకులు ఉత్తం, సంతోష్, పండిత్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్‌లు దోహదం చేస్తాయి

◆ జగద్గిరిగుట్ట సిఐ నరసింహ



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** విద్యార్థినీ, విద్యార్థులలో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదం చేస్తాయని జగద్గిరిగుట్ట సిఐ నరసింహ అన్నారు. శనివారం కూకట్ పల్లి శుభోదయ కాలనీ ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కు జగద్గిరిగుట్ట సిఐ నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థుల చే ఏర్పాటు చేసిన ప్రదర్శను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో నైపుణ్యం పెరగడానికి దొహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025'ను నిర్వహించిన అనురాగ్ యూనివర్సిటీ




**ముషీరాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి) :** అనురాగ్ యూనివర్సిటీ టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025కి ఆతిథ్యమిచ్చింది. విభిన్న రంగాలకు చెందిన ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు, నిపుణులను ఒకచోట చేర్చింది. 'నెక్స్ట్ ఈజ్ నౌ' అనే థీమ్ చుట్టూ కేంద్రీకృతమై, వక్తలు సైయంట్ వ్యవస్థాపకుడు డా.బివిఆర్.మోహన్ రెడ్డి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల, మాజీ ఐఏఎస్ డా.జయప్రకాష్ నారాయణ్ సాంఘిక సంస్కరణ, సాంకేతికత, వ్యవస్థాపకత, కళలకు సంబంధించిన అంశాల గురించి ప్రేక్షకులతో మాట్లాడారు. విద్యను విప్లవాత్మకంగా మార్చడం, నాయకత్వాన్ని పునర్నిర్మించడం నుండి సృజనాత్మకత, సుస్థిరత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పెంచడం వరకు చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో డెలాయిట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మోమిడి, ఆంసాట్ టెక్నాలజీస్ సీఈఓ రిద్ధిష్ సోనీ, వీడియో సృష్టికర్త అగ్నివ్ వినోద్, శాండిల్య పిసాపాటి, కార్తీ సుబ్బరామన్, నిష్ఠ యోగేష్ పాల్గొన్నారు.

## 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు శాశ్వత భవన నిర్మాణానికి కృషి

హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోషి హామీ



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 01(ప్రజా జ్యోతి :** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు తాత్కాలిక భవనం వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని శాశ్వత కోర్టు భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోషి హామీ ఇచ్చారు.14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదుల కోసం అడ్వకేట్ కో-ఆపరేటివ్ సొసైటీ వారి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ హాలు ప్రారంభోత్సవానికి హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోషి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు.హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి,జస్టిస్ నందికొండ నర్సింగరావులతో కలసి ఆయన మాట్లాడుతూ కోర్టు పనుల నిమిత్తం వచ్చే క్లైంట్స్ సౌకర్యార్థం మరుగుదొడ్లు మూత్రశాలల ఏర్పాట్లు చేయిస్తామని,కోర్టు పరిధిలో అధిక కేసులు పెండింగులు ఉండడంతో కేసుల సత్వర పరిష్కారం కోసం నూతన జడ్జిల నియామకం చేపడతామని ఆయన తెలిపారు.అనంతరం హైకోర్టు జస్టిస్ శ్యామ్ కోషితో పాటుగా హైకోర్టు జస్టిస్ విజయసేన్ రెడ్డి, నందికొండ నర్సింగ్ రావు,రంగారెడ్డి జిల్లా జడ్జి శశిధర్ రెడ్డిలను హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు. బిక్షపతిగౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి ఎస్.శశిధర్ రెడ్డి,న్యాయవాదుల పరస్పర సంఘం అధ్యక్షులు పిల్లర్ శెట్టి శ్రీనాథ్ టీం సభ్యులు,హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీ సంతోష్ కుమార్ గౌడ్ టీం సభ్యులు ,స్థానిక జడ్జి సాల్మ ఫాతిమా,బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్,అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వేంకటేశ్వరుని పల్లకిసేవ ఉత్సవం







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 01, ప్రజాజ్యోతి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి ప్రాచీనమైన దేవరకోట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఘనంగా పల్లకిసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరంలో జరిగే ఉత్సవాలలో బ్రహ్మోత్సవాలు మాసోత్సవాలు ,పక్షోత్సవాలు మాదిరిగానే వారోత్సవాలు ప్రతి శనివారం స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్నమని తెలిపారు. అలాగే ప్రతి శ్రవణ నక్షత్రం స్వామి వారికి విశేష అభిషేకం ,పల్లకిసేవ ,విశేష అర్చనలు జరుతాయని తెలిపారు ఈ పూజలలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. అలాగే ఆలయ అర్చకులు శిరిశినహల్ నవీన్ కుమారాచార్యులు ,సముద్రాల జగన్మోహనా చార్యులు ఉదయమే స్వామి వారికి అభిషేకం ,అర్చన ,నివేధన ,మంగళాశాసనం నిర్వహించి శ్రీనివాసునికి పల్లకిసేవ నిర్వహించి అనంతరం మహా హారతి ,శాత్తుమురై భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారని కొండ శ్రీ నివాస్ తెలిపారు. ఇలాగే ప్రతి శనివారంతో పాటు ప్రతి మాసం వచ్చే శ్రవణ నక్షత్రం రోజున భక్తులు అధిక సంఖ్యలో ఆలాయానికి వచ్చి లక్ష్మీ వేంకటేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఉత్తమ విద్యార్థులకు ఉగోరా అవార్డులు

- అత్యుత్తమ (అంద) విద్యార్థినికి ఉగోరా అవార్డు (నగదు పారితోషకం)
- మెరిట్ విద్యార్థిని కే. దివ్యకు అందజేసిన ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్
- మిర్యాలగూడలో బి కిరణ్ కు నగదు బహూకరణ



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగోరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగోరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదిక ను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించిన కే దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉ గోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం కే దివ్యను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి, పద్మా, మంజుల, గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మిర్యాలగూడలో...** ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు 5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్న, జి సంధ్యారాణి, కే అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో వసతుల కల్పనే ధ్యేయం


ఎమ్మెల్యే గాంధీ, రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,మార్చ్ 01 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో రూ. 78 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ లో భాగంగా ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ (రాష్ట్ర సమగ్ర శిక్షఅభియాన్) నిధులు ద్వారా జెడ్ పి హెచ్ స్ శేరిలింగంపల్లి పాఠశాలలో నిర్మించిన అదనపు ఆరు తరగతి గదులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,ఎంఈఓ వెంకటయ్య, పలువురు ప్రముఖులు, నాయకులతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం వారు మాట్లాడుతూ..చూడ ముచ్చటైన తరగతి గదులు,క్లాస్ రూమ్ లో డ్యూయల్ డెస్క్ లు,విద్యుత్తు వెలుగులు,పరిశుభ్రమైన టాయిలెట్లు,స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంకులు,వంటగదులు భోజనశాలలు,వాకింగ్ ట్రాక్లు చుట్టూ ప్రహరీలు ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని పెంచిపెడుతున్నాయని అన్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను అందిస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..విద్యాభివృద్ధి కోసం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు.అందులో భాగంగానే విద్యార్థులకు ఉపయోగకరమైన అవసరమైన అదనపు తరగతి గదులను త్వరితగతిన నిర్మించి, వారికి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.విద్యార్థులంతా చరవాణిలు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు సద్వినియోగించుకొని మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని చెప్పారు. ప్రతి ఒక్కరు లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ ఈ డబ్లు ఐ డి సి, ఈఈ రాంకుమార్,డిఈ కలీముద్దీన్, ఏఈ శ్యామ్ ప్రసాద్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్,వార్డ్ మెంబర్ శ్రీకళ,రాజ్ కుమార్,సుధాకర్ రెడ్డి,పాండు ముదిరాజ్,రవీందర్,సయ్యద్ నయీమ్, ఉపాధ్యాయులు కరుణ, వీరేశం,ఆంజనేయులు, పద్మావతి, విజయ,పద్మకుమారి, సూర్యప్రభ, శ్రీనివాసులు,కిషోర్,సుజాత,పద్మావతి, విద్యార్థులు,స్థానిక కార్యకర్తలు గణేష్ ముదిరాజ్, మల్లేష్,నటరాజ్,మహేందర్ సింగ్,సలీం,మహిళా నాయకురాళ్లు కుమారి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ బీ2బీ ఎక్స్‌పో

### శక్తి అవార్డులతో మహిళా వ్యాపారులకు సత్కారం




**శేరిలింగంపల్లి,మార్చి 01 (ప్రజాజ్యోతి):** మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్‌ఈ), బీ2బీ ఎక్స్‌పో 2025 గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో రెండో రోజూ కొనసాగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) చైర్‌పర్సన్) నిర్మలా జగ్గారెడ్డి,అతిథిగా ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుంచు గ్లోరీ స్వరూప హాజరయ్యారు. సీఓడబ్ల్యుఈ జాతీయ అధ్యక్షురాలు లలితా ఆలూరి, సీఓడబ్ల్యుఈ వ్యవస్థాపక డైరెక్టర్ సుమన్ కుమార్ పాల్గొన్నారు. శనివారం ఈ సదస్సు సస్టైనబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ, గ్రామీణ ఎంట్రప్రెన్యూర్షిప్, మహిళా పారిశ్రామికవేత్తల కోసం గ్లోబల్ మార్కెట్ అనుసంధానం అనే అంశాలపై దృష్టి సారించింది. ఈ సెషన్లు ప్రాక్టికల్ లెర్నింగ్, మహిళా వ్యాపారులను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే నెట్‌వర్కింగ్ అవకాశాలు అందించాయి. వ్యాపార వృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి.సర్క్యులర్ ఎకానమీ రిడ్యూస్, రీసైకిల్, రీయూజ్, రీడిజైన్ అనే అంశంపై జరిగిన చర్చను టోష్నివాల్ కేబుల్స్ డైరెక్టర్ %ఇ% (క్రాఫ్ట్) ఎట్సెటెరా ఆర్గానిక్స్ వ్యవస్థాపకురాలు నిధి టోష్నివాల్ నిర్వహించారు.ఈ ప్యానెల్‌లో ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ వ్యవస్థాపకురాలు కరుణా గోపాల్ వర్తకవి, సిడ్బీ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) సీజీఎం డాక్టర్ రవీంద్ర కుమార్ సింగ్, యూఎస్సీసీ (స్పెయిన్) మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఓవైస్ సర్మద్, నవరత్నం ఈకో ప్రొడక్ట్స్ (యూఎస్ఏ) సహ వ్యవస్థాపకురాలు గీతా వంగరి తదితరులు పాల్గొన్నారు. గ్లోబల్ టు రూరల్-లెర్నింగ్స్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్' సెషన్‌ను ఆఫీస్ రిపబ్లిక్ సహ వ్యవస్థాపకురాలు గీతా రావు నిర్వహించారు.ఈ చర్చలో యూఎస్ఏలోని స్కోర్.ఓఆర్జీ మాజీ అధ్యక్షురాలు ఉషా గోపాలరత్నం, 24 మంత్ర వ్యవస్థాపకుడు, ఎండీ శీలం రాజశేఖర్ రెడ్డి, వైబ్రంట్ ఇండియా వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ వ్యాపార-ఎగుమతుల సలహాదారు డాక్టర్ జగత్ షా, చెన్నైకి చెందిన సమన్వయ సోషల్ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రామ్ సుబ్రమణియన్ ఒరుగంటి ఉన్నారు.వీరు ప్రపంచ స్థాయి పురోగతులను గ్రామీణ ఎంట్రప్రెన్యూర్షిప్‌కు అనుసంధానం చేయడం ద్వారా సమగ్ర ఆర్థికాభివృద్ధిని ఎలా సాధించవచ్చో చర్చించారు. 'గ్లోబల్ సప్లయ్ చైన్స్‌కు ఎస్ఎంఈలు సిద్ధం కావడం' అనే సెషన్‌ను వ్యాపార కోచ్,స్వతంత్ర మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్,అదానీ గ్రూప్ మాజీ జాయింట్ ప్రెసిడెంట్ సుధాకర్ బుదరాజు నిర్వహించారు.ఈ చర్చలో జెమ్ పోర్టల్‌కు చెందిన రవి వర్మ,ఐమూవ్ రెప్రెజెంటేషన్ హెడ్ అరుణాచలం కార్తికేయన్,ఫిలిప్పీన్స్‌కు చెందిన ఆర్టిస్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతినిధి రూబీలిన్ హెర్నాండెజ్ మాట్లాడారు.స్మాల్ అండ్ మిడ్వైజ్డ్ ఎంటర్‌ప్రైజెస్ గ్లోబల్ ప్రమాణాలకు తగిన విధంగా అభివృద్ధి చెందడం,అంతర్జాతీయ సరఫరా భాగస్వాములు కావడం కోసం తీసుకోవాల్సిన వ్యూహాలను వివరించారు.

## వీడలేక.. వీడ్కోలు

- చదువులమ్మ ఒడిలో ఒక్కటైన నేస్తాలు
- మరిన్ని ఉన్నత చదువుల పయనంలో
- భవిష్యత్తుపై కలలతో బయటకి
- వాగ్దేవి కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం
- అలరించిన విద్యార్థుల నృత్యాలు





**బోథ్, మార్చ్ 1, (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండేళ్ల పాటు విద్యాభ్యాసం చేసిన కళాశాలలో తమ అనుభవాలను పంచుకున్నారు. సంబర సందడిగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు కార్తీక్, ముత్యం, సతీష్, అధ్యాపకులు హరీష్, మహేష్, దత్తు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బండి సదానందం యాదవ్



**మందమర్రి, మార్చి 01 ప్రజాజ్యోతి :** మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు బండి సదానందం యాదవ్-లక్ష్మి దంపతులు నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. కోటపల్లి మండలం జనగామ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కుకట్ల పోషం మల్లేశ్వరి దంపతుల కుమార్తె అంజలి వివాహానికి యాభై వేల రూపాయలతో పాటుగా పట్టు వస్త్రాలను అందించి పెద్దదిక్కుగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన సదానందం మాట్లాడుతూ భగవంతుడి అనుగ్రహం చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని ఆదర్శంగా తీసుకుని పేదలకు సహాయ సహకరాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు,మహిళాలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు





**కాగజ్ నగర్ రూరల్: మార్చి 1 (ప్రజా జ్యోతి) :** కాగజ్ నగర్ మండలం మాలిని గ్రామపంచాయితీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం వారు అందించే ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడంలో భాగంగా మొదటగా క్రింది స్థాయిలో ఇంటి నిర్మాణానికి సంబంధించిన పునాది మొదలుకొని పూర్తి స్థాయి ఇంటి వరకు ఏవిధంగా నిర్మించుకోవాలి అన్న విషయం పై గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు కావల్సిన సమాచారాన్ని తెలియచేసి అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం పొందిన లబ్ధిదారులకు వారికి రెండు రకముల నిర్మాణంకు సంబంధించిన మార్కౌట్లను గ్రామంలో వేసి ప్రజలకు పూర్తి సమాచారం అందిచి అవగాహన కల్పిస్తు ప్రిగ్రౌండింగ్ ఇందిరమ్మ హౌసింగ అవైర్నేస్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఏఈ మరియు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ఎస్ఆర్ డిజి స్కూల్లో సైన్స్ ఎక్స్పో




**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** చదువుకునే వయసు నుండి విజ్ఞానంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని ఎస్ఆర్ డిజి స్కూల్ నిర్వాహకులు వెల్లడించారు. కూకట్ పల్లిలోని క్యాంపస్ లో శాస్త్ర పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఆర్. డీ.జీ స్కూల్ డీజీఎం అరుణ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ గిర్వాణి హాజరై సైన్స్ ఎక్స్ పో ను ప్రారంభించారు. ఈ ఎక్స్ పో ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను బయటకు తీసే అవకాశం లభిస్తుందని అదేవిధంగా వారి ఆలోచించే విధానంలో సైతం మార్పులు కలుగుతాయని అన్నారు. ఈ ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా బుర్రకథ విద్యార్థులు చెప్పడంతో ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి లోనయ్యారు. అంతరిస్తున్న కళను విద్యార్థులు వారి మాటల్లో వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూర్వం ఊర్లల్లో బుర్రకథ ప్రత్యేక సంస్కృతిలను సంతరించుకొని విరాజిల్లిందని ప్రస్తుతం అది చెప్పే వారే కరువయ్యారని వ్యాఖ్యానించారు. తమ పాఠశాలలో విద్యతోపాటు అన్ని రకాల సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు అలవరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు శ్వేత, ఏజీ ఎమ్ బిల్లీ గ్రామ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా గొప్ప పుణ్యకార్యం

◆ జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వారసుడు మన్నే నాగ ఫణింద్ర

◆ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ



**శామీర్ పేట్, మార్చి 01 (ప్రజా జ్యోతి) :** అన్నదానం మహా ప్రసాదం అని అన్నదానం చేయడం ద్వారా ఎంతో పుణ్యం లభిస్తుందని పారిశ్రామిక వేత్త, జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వారసుడు మన్నే నాగ ఫణింద్ర అన్నారు. పారిశ్రామిక వేత్త, జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కీ.శే.మన్నే సుబ్రహ్మణ్యం ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. మూడుచింతల పల్లి మండలం ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం అభివృద్ధి కీ వారు చేసిన సేవలను గుర్తిస్తూ ,వారి జ్ఞాపకార్థంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి వారసుడు మన్నే నాగ ఫణింద్ర ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానం కు ఏది సరితూగదన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు.ఇలాంటి దైవ కార్యక్రమాలు చేసే అవకాశం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి దైవ దర్శనం కోసం వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, భరత్ రెడ్డి, గ్రామస్తులు,భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

- రైల్వే మిషన్ ప్లాస్మా కటింగ్‌తో శకలాల తొలగింపు
- ఘటన స్థలానికి చేరుకోనున్న మంత్రులు సీఎస్
- నేడు మృతదేహాలను వెలికి తీసే అవకాశం ఉందా..?
- జిల్లా కేంద్రంలో అంబులెన్సు రెడీ - సొరంగం వద్ద ఉద్రిక్తత నెలకొంది




**నాగర్ కర్నూల్ మార్చ్ 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బిసి సొరంగంలో గత నెల 22వ తేదీన సొరంగం లోపల టిబిఎం మిషన్లో ఇంజనీర్లతో పాటు కార్మికులు సొరంగంలోపల పనులు చేస్తుండగా, సొరంగం కూలిన సంఘటన విషయం విధితమే, కాగా ఆరు రోజులపాటు సొరంగంలోపల ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, నేవీ, ఆర్మీ ర్యాట్ హెూల్ మైనర్స్, ఎన్ జి ఆర్ ఐ సింగరేణి రెస్క్యూ ఆర్మీ ఎక్స్కర్ట్ 11 ఏజెన్సీల ద్వారా నిరంతరాయంగా రెస్క్యూ ఆపరేషన్ చేయగా చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలను కాపాడలేకపోయారు, ఇదిలా ఉండగా శుక్రవారం రంగంలోకి దిగిన నేషనల్ జి ఆర్ జియో ఫిజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్స్, అదేవిధంగా జిపిఆర్ గ్రౌండ్ పినాట్రేటింగ్ రాడార్ పరికరాలతో కొనసాగుతున్న రిస్కీ ఆపరేషన్ భూమిలో కూరుకుపోయిన వారి ఆచూకీ కనిపెట్టి జిపిఆర్ మిషన్ తో ఐదు ప్రదేశాల్లో మృత దేహాలు ఉన్నట్టు స్పష్టంగా స్కానింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్జీఆర్ఐ టీం గుర్తించిన స్పాట్లపై మార్కింగ్ చేయడానికి లోపలికి వెళ్ళిన బృందం మార్కింగ్ తర్వాత బురద తవ్వుతూ తప్పిపోయిన వారి ఆచూకీ కోసం రెస్కు చేయనున్న రక్షణ దళాలు బురద తవ్వకాల అనంతరం పూర్తి వివరాలను ఉన్నతాధికారులు వెల్లడించే అవకాశాలు ఉన్నట్లు విశ్వాసనీయమైన సమాచారం. శనివారం హైదరాబాద్ నుంచి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పర్యాటక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సి ఎస్ శాంతకుమారి, రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ ఉదయం ఘటన స్థలానికి బయలుదేరారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ ప్రాంతంలో మృతదేహాలను తరలించే విధంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్సు ఏర్పాటు చేశారు. ఈరోజు ప్రభుత్వపరంగా అన్ని కోణాల్లో ప్రకటనలు వెలువడే అవకాశం ఉన్నది. మృతుల కుటుంబాలు ఎస్ ఎల్ బి సి జేపీ కార్యాలయం వద్ద వేచి చూస్తున్నారు. సొరంగం ప్రాంతం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది, మంత్రులు తెలంగాణ రాష్ట్ర సిఎస్ ఘటన ప్రాంతం చేరుకున్న తర్వాత ప్రభుత్వపరంగా అన్ని కోణాల్లో ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. సొరంగం ప్రాంతం వద్ద చేరుకొని రెస్క్యూ బృందాలతో వివరాలను సేకరిస్తున్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సి ఎస్ శాంత కుమారి

# టన్నెల్‌లో మృతి చెందిన వాళ్ళు

- జారండ్ రాష్ట్రానికి చెందిన వాళ్లు నలుగురు - ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాళ్లు ఇద్దరు
- జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన ఒకరు - పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఒకరు
- మొత్తం టన్నెల్లో చనిపోయిన వారు ఎనిమిది మంది కార్మికులు



**నాగర్ కర్నూల్ మార్చ్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లోని దోమలపెంట గ్రామ సమీపంలో ఎస్ ఎల్ బి సి సొరంగంలో 22వ తేదీ నాడు టిబిఎమ్ మెషిన్ తో పనులు చేస్తుండగా సొరంగం కూలిన ఘటన విషయం విధితమే, సొరంగంలోపల టిపిఎం మిషన్ ముందర చిక్కుకున్న 8 మంది కార్మికులు మృతి చెందినట్లు నేషనల్ జియోఫిరికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ జిపిఆర్ మిషన్ గ్రౌండ్ పినా రేటింగ్ రాడార్స్ పరికరాలతో ఐదు స్పాట్లను గుర్తించి మూడు మీటర్ల లోతులో మృతదేహాలు ఉన్నట్టు శుక్రవారం జిపిఆర్ఎస్ స్కానింగ్ ద్వారా కనుక్కోవడం జరిగింది , జరిగిన సంఘటనలు మృతి చెందిన కార్మికుల వివరాలు ఇలా ఉన్నాయి. జార ఒడ్ రాష్ట్రానికి చెందిన మృతి చెందిన కార్మికులు సంతోష్ సాహు,(37) స్వగ్రామం టిర్ర జిల్లా భూముల రాష్ట్రం ఝూర ఒడ్, జాక్తాసిస్(37) స్వగ్రామం కోబి టోలి జిల్లా గుంల, రాష్ట్రం జార ఒడ్, సందీప్ సాహూ(28) స్వగ్రామం ఉమ్రా నక్ టి టోలి, రాష్ట్రం ఝూర ఒడ్ అనూజ్ సాహూ, (25)స్వగ్రామం ఖంబియా కుంభటోలి, జిల్లా గుమ్లా రాష్ట్రం ఝూర ఒడ్ ఈ నలుగురు జార ఒడ్ రాష్ట్రానికి చెందిన కార్మికులు. శ్రీనివాస్(50) స్వగ్రామం ఫర్జాండ్ మోహన్పూర్ మాటి గావ్, జిల్లా చందోలి రాష్ట్రం ఉత్తర ప్రదేశ్, మనోజ్ కుమార్(51) స్వగ్రామం బంగారు మావు జిల్లా సఫిపుర రాష్ట్రం ఉత్తర్ ప్రదేశ్, సన్నీ సింగ్(45) స్వగ్రామం గురహమన్ హసన్, రాష్ట్రం జమ్మూ కాశ్మీర్, గురుప్రీత్ సింగ్(40) స్వగ్రామం చీమకలాన్, జిల్లా తరుణ్, రాష్ట్రం పంజాబ్ మృతుల వివరాలు ఇలా ఉన్నాయి కాగా మృతుల్లో జార ఒడ్ రాష్ట్రానికి నలుగురు కార్మికులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కార్మికులు పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఒక కార్మికుడు అదేవిధంగా జమ్మూ కాశ్మీర్ కి చెందిన ఒక కార్మికుడు మృతి చెందిన వాళ్లలో ఉన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

- ఎస్సీ వర్గీకరణ సాధన అమరవీరులకు అంకితం



**జడ్చర్ల మార్చి 01 (ప్రజా జ్యోతి)** ఎస్సీ వర్గీకరణ సాధన అమరువీరులకు అంకితమని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం రోజు జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గత 31 సంవత్సరాల నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయడంలో చాలా కీలకమన్నారు ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు వివిధ నిరసన కార్యక్రమాలల్లో పాల్గొని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పై గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమంలో మరియు తెలంగాణా ప్రభుత్వంలో అసెంబ్లీ ముట్టడి,ఛలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమాలలో పాల్గొని తమ పోరాట పటిమను ప్రదర్శించి తమ తమ విలువైన ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల బిడ్డలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించినందుకు చాలా గర్వంగా ఉందని చెప్పారు. అదేవింగ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన వివిధ సందర్భాలను గుర్తు చేసుకొని వారి త్యాగాలను స్మరించుకున్నారు.వారు చేసిన ప్రాణ త్యాగాల వల్లనే నేడు సాధించిన ఎస్సీ వర్గీకరణ అంకితం చేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ డి.కృష్ణయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ, సీనియర్ నాయకులు కొంగళి నాగరాజు, మాదిగ, కరాటే శ్రీను మాదిగ జిల్లాఅధికార ప్రతినిధి వినోద్ మాదిగ జిల్లా కార్యదర్శి వాడ్యాలా శివ మాదిగ మండల అధ్యక్షులు కందూరి యాదయ్య మాదిగ, టౌన్ అధ్యక్షులు దేపల్లి రాజేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గంగాపూర్ చెన్నకేశవులు మాదిగ, సీనియర్ నాయకులు బృందం గోపాల్ మాదిగ, లింగంపేట్ భీమ్ రాజ్ మాదిగ,కొంగళి సత్యం మాదిగ,కొంగళి నరేందర్ మాదిగ,ప్రభు మాదిగ,కాశీం మాదిగ,కోడ్గల్ రమేష్ మాదిగ,గొల్లపల్లి యాదయ్య మాదిగ,గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాదిగ అమర వీరుల దినోత్సవం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:**మార్చ్1 మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజక వర్గం గుండుమాల్ మండల హెడ్ క్వార్టర్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈరోజు ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణా ఎమ్మార్పీఎస్ మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ అమరవీరుల త్యాగాలను గురించి మాట్లాడిన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గుండుమాల్ మండలం అధ్యక్షులు సోలాపురం రమేష్ బాబు, గుండుమాల్ మండలం ఏ.కె బిల్డర్ యువ నాయకులు అంజి యాదవ్, నారాయణ పేట జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పిరంగి వెంకట్,యర్ర కృష్ణ అన్న మాదిగ,పిరంగి శివన్నా, డబ్బు వెంకటేష్ మాదిగ,కోడిగుడ్ల కృష్ణ. వేపూర్ రామకృష్ణ,తోట్ల కృష్ణ,పిరెంగి బాలన్నా,జిల్లా ఎమ్మార్పీఎస్ కళాకారులు బందెరి కృష్ణ మాదిగ,బ్యాగారి కృష్ణ,వడ్ల శ్రీను, బొర్రా భారత్ మాదిగ,బర్రె దస్తన్న,సిద్దు మాలేకాడి, బర్రె కృష్ణ మాదిగ,నల్లగాళ్ళ రాధా కృష్ణ, జోగామోళ్ళ సాయిలు,పిరెంగి ఎల్లయ్య, వేపూర్ కృష్ణ,కొమ్మూర్ రాజు,కోళ్ళ అంజిలయ్య, దండే కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:**నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని ఖాజీపూర్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తీసి నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగినది.ఇట్టి స్వాధీనం చేసుకున్న 4 ట్రాక్టర్ల ఇసుకను పోలీస్ స్టేషన్కు తరలించారు.ఎవరైనాను అక్రమంగా ఇసుకను తరలించడం,డంపులుగా ఏర్పాటు చేయడం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎసై తెలిపారు.



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- పేదల బడ్జెట్ కాదు కార్పోరేట్‌ల అనుకూల బడ్జెట్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చ్01:**కేంద్ర బడ్జెట్ ను సవరించాలని కోరుతూ దామరగిద్ద మండల కేంద్రంలో సీఐటీయూ,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు జోషి అధ్యక్షాత వహించగా ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల బడ్జెట్ లో వివక్షత చూపిందని అన్నారు. రాష్ట్రం నుంచి బీజేపీ కి ఎనిమిది మంది ఎంపీ లను ఇద్దరు మంత్రులను తెలంగాణ ప్రజలు ఓట్లేసి కేంద్రంకి పంపిస్తే రాష్టనికి బడ్జెట్ లో అన్యాయం జరిగితే ఒక్క మాట కూడా మాట్లాడక పోవడం సిగ్గు చెటని అన్నారు. బడ్జెట్ లో ఉపాధి హామీ పతకానికి సరిపడ నిధులు పెంచలేదని అన్నారు. దేశ జనాభాలో డెబ్బై శాతం ప్రజలు వ్యసాయం మీద ఆధార పడి జీవిస్తున్న ఎరువులకు విత్తనాలకు పంటల మద్దతు ధరలకు సరి పడ ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. ఇది పేదలను కొట్టి కార్పొరేట్ లకు దొచి పెట్టేవిదంగా ఉందని అన్నారు. వికారాబాద్ కృష్ణ రైల్వే కు నిధులు కేటాయించలేదని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హెూదా ఉశేలేదని అన్నారు.వెనుకబడిన నారాయణ పేట జిల్లా కు కేద్రియ విద్యాలయం,నవోదయ విద్యాలయం, సైనిక్ పాఠశాల ఏర్పాటు నారాయణ పేట కొడంగల్ ఎత్తి పోతల పథకానికి నిధుల కేటాయింపు లాంటి మాటే లేదని అన్నారు. కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, నాయకులు శివకుమార్, నర్సింహా, హన్మంతు, సదానందం, అరుణ్, మోహన్, రాములు, కనకప్ప, భీంశేన్ అంగన్వాడీ, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు,వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# అద్దె ఇంటి యజమాని కుటుంబాన్ని కలవనున్న సీఎం రేవంత్ రెడ్డి

- వనపర్తి బాల్య మిత్రులతో భోజనం -నేడు వనపర్తికి సీఎం రేవంత్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 1(ప్రజా జ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తికి రానున్న తరుణంలో తాను విద్యాభ్యాసం చేసిన వనపర్తి జ్ఞాపకాలను నెమరు వేసుకోనున్నారు.మొదట పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని మైదానంలో ఎలిప్యాడ్ దిగిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అక్కడి నుండి తాను విద్యాభ్యాసం చేసే సందర్భంలో అద్దెకు ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని కలిసి ముచ్చటించనున్నారు. అక్కడ తన జ్ఞాపకాలను ఆ కుటుంబంతో పంచుకున్న అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనతోపాటు విద్యాభ్యాసం చేసిన మిత్రులు ఇతర స్నేహితులు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వారితో పాటు ముఖ్యమంత్రి భోజనం చేయనున్నారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని హైదరాబాద్ కు బయలుదేరనున్నారు.

**మాది అక్కాతమ్ముళ్ల బంధం: పార్వతమ్మ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండవ తరగతి నుండి 12వ తరగతి వరకు తన ఇంట్లోనే ఉండి విద్యాభ్యాసం చేయడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఇంటి యజమాని పార్వతమ్మ తెలిపారు.తన ఇంట్లో అద్దెకు ఉన్న ఏనాడు ఇతర కుటుంబ సభ్యునిగా తాను చూడలేదని,తన సొంత తమ్మునిగా చూసుకున్నానని ఆమె అన్నారు. మా ఇంట్లో ఉండి చదివిన వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాక కూడా మా కుటుంబాన్ని






గుర్తించుకొని వనపర్తికి వచ్చిన సందర్భంగా మా ఇంటికి రావడం ఎంతో ఆనందకరంగా ఉందని కళ్ళలో నీళ్లు నింపుకొని పార్వతమ్మ అన్నారు.ఎంత ఎత్తుకు ఎదిగిన మా తమ్ముడు పాత జ్ఞాపకాలను మరువలేదని ఆమె అన్నారు.చిన్నప్పటి నుండి కూడా పట్టుదల గల వ్యక్తి అని,తాను అనుకున్న పని ఎంత కష్టమైనదైనా ఇష్టంగా చేసేవాడని ఆమె అన్నారు.ముఖ్యమంత్రి మా ఇంటికి వచ్చిన రోజు శుభ దినమని,పండుగ రోజు అని ఆమె అన్నారు.నా జన్మకు ఇది చాలు అని అన్నారు.

**ముఖ్యమంత్రితో భోజనం చేయడం అదృష్టం :స్నేహితులు**

ముఖ్యమంత్రి అయ్యాక ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా తమతో కలిసి భోజనం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని బాల్యమిత్రులు అన్నారు.వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో భాగంగా ఆదివారం వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మిత్రుల బృందాన్ని కలిసి వారితో ముచ్చటించి అనంతరం విందు ఆరగించనున్నారు.విషయం తెలిసిన నాటినుండి మిత్రులందరు.ఆనందంలో మునిగి తేలుతున్నారు.

# మంటల్లో హరితహారం చెట్లు దగ్ధం

- నిప్పు పెడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు
- చెత్తకు బదులుగా చెట్లకు నిప్పు

**నాగర్ కర్నూల్, మార్చ్ 01 ప్రజా జ్యోతి** రైతులు చెత్తకు బదులుగా ఏకంగా హరితహారం చెట్లకు,మొక్కలకు నిప్పు పెడుతున్న సంఘటన జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.గత రెండు సంవత్సరాల క్రితం హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రాధాన రహదారుల వెంట నాటిన మొక్కలు కాస్త పెద్దవి అవుతుండగా చెట్లనుండి రాలిపోయిన ఆకులు,పిచ్చి మొక్కలు,చెత్తను రైతులు నిప్పు పెడుతున్నారు.దీంతో ఏపుగా ఎదిగిన హరితహారం లో నాటిన చెట్లు మంటల్లో కాలి పోతున్నాయి.ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం వర్షాలు సంవృద్ధిగా కురిసేందుకు,పర్యావరణాన్ని కాపాడేందుకు చెట్లను పెంచేందుకు కోట్ల రూపాయల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తుంటే అధికారులకు మాత్రం ప్రభత్వ ఆదేశాలను ఖాతరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో లోని నాగనూల్ శివారులో గత వారం రోజులుగా హరితహారం చెట్లు కాలిపోతున్నా మున్సిపల్ కమిషనర్, అధికారులు,సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల స్పందించి హరితహారం మొక్కలకు నిప్పులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మాదిగ అమరవీరులకు మరణం లేదు

గువ్వలదిన్నె జంబయ్య మాదిగ
ఎమ్మార్పీఎస్ కేటి దొడ్డి మండల ఇంచార్జి

- జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారు



**గద్వాల మార్చి01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరులకు పువ్వుల దండలతో ఘనమైన నివాళి అర్పించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ,మాదిగ అమరులకు కే టి దొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ, మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని మాదిగ వీరుల మరణం లేదు.జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించి ఉంటారని అమరుల ఆశయ సాధన కోసం మంద కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సమసిద్ధమై ఉండాలని లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగలు సిద్ధమై ఉండాలని మాదిగల విజయం అమరులకు అంకితం అని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో నక్కలి నర్సింలు,కొండాపురంరాజు, నందిన్నె అధ్యక్షులు నర్సింహా, పుగ్గాలఈరన్న, గోకరప్ప, కొండన్న, కర్రెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగఅమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి

* ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ



**భీమదేవరపల్లి మార్చ్ 01 ప్రజా జ్యోతి...** మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కడారి ప్రభాస్ మాదిగఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ అమరవీరులకునివాళి అర్పించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ ఘనత మాదిగ అమరవీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్మరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్, ముల్కనూర్ తాజా మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, కెఎంఆర్ ఇండస్ట్రీ ఎండి కొడముంజ మహేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఐలపాక స్వామి ,ఎమ్మార్పీఎస్ మహిళ మండల అధ్యక్షురాలు వేల్పుల పాప అక్క ,అంబేద్కర్ సంఘం నాయకులు వెల్తూరి ప్రేమ్ కుమార్ , కండే సుధాకర్, అంబాల చక్రపాణి,బహుజన నాయకుడు తూముల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**భీమదేవరపల్లి మార్చ్ 01 ప్రజా జ్యోతి:** ఉమ్మడి వరంగల్ ప్రజల కల నెరవేర్చిన ప్రధానమంత్రి మోడీ సర్కార్ వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మండలంలో బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు.శనివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి వరంగల్ ప్రాంత ప్రజల దశబ్దల కళ నెరవేరిన రోజు అని, వరంగల్ ప్రాంత ప్రజలే కాకుండా వరంగల్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల ప్రజలు దేశ ప్రధానికి రుణపడి ఉంటారని, ఈ యొక్క విమానాశ్రయం ప్రకటన కోసం కృషి చేసిన భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని మరొకసారి రుజువైందని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ,మాజీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్,దొంగల వేణు, కాంకల సదానందం,దొంగల రనప్రతప్,వేముల ప్రసాద్,చొప్పరి నవీన్,బొల్లంపల్లీ శ్యామ్,అలుగు భాస్కర్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ఉద్యమకారునికి డాక్టరేట్



**భీమదేవరపల్లి మార్చ్ 01. ప్రజాజ్యోతి...** తెలంగాణ ఉద్యమకారుడు ప్రభుత్వ ఉపాధ్యాయునికి డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సన్మానించారు.మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు మల్లారెడ్డికి ఢిల్లీ కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సామాజిక సేవ విభాగంలో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మల్లారెడ్డి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. వీర తెలంగాణ ప్రజా వేదిక కన్వీనర్, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. 1997 లో వీర తెలంగాణ ప్రజా వేదిక ద్వారా హుస్నాబాద్ లో శంఖారావం పూరించారు. 2001 నుండి తెలంగాణ వచ్చేవరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అంతేకాకుండా జగిత్యాల జిల్లా నమలికొండ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ, మౌలిక వసతుల కోసం సొంతంగా ఆరు లక్షల రూపాయలు కేటాయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని 1 నుండి 5 తరగతులకు 2012 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మల్లారెడ్డి ప్రారంభించినారు. మల్లారెడ్డి డాక్టరేట్ పట్టా సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి వరంగల్ ప్రజలకల నెరవేర్చిన ప్రధానమంత్రి మోడీ సర్కార్



* వరంగల్ మామునూర్ ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్.
* ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మస్తుర్తి శ్రీకాంత్ ..

**ఎల్కతుర్తి మార్చి 1 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జాతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ. దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి వరంగల్ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరిన రోజు అని వరంగల్ ప్రాంత ప్రజలే కాకుండా వరంగల్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల ప్రజలు దేశ ప్రధానికి రుణపడి ఉంటారని, ఈ యొక్క విమానాశ్రయం ప్రకటన కోసం కృషి చేసిన జాతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కృష్ణ రెడ్డి కి మరియు బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని మరొక్కసారి రుజువైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్, చేదురాల వెంకటేష్, పెరుగు మధు, వంగ రమేష్, కోడెం రమేష్, విద్యాసాగర్, సుకినే సుధాకర్, సింగన బోయిన రాజు, అంబీర్ శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి, పాండ్రాల రాజయ్య, ఎట్ల రగోతం రెడ్డి, అల్లి కుమార్, ఎర్ర గొల్ల రాజు, బొక్కల పాటి కుమారస్వామి, చీర్లవంచ అనిల్, శుభ వర్ధన్, ఉడుత సూర్యనారాయణ, సల్వాల కిరణ్, దాసరి తేజ, మస్తుర్తి తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్లు కొమ్మిడి నిరంజన్ రెడ్డి, అంబాల ప్రతాప్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థుల బాల వన్మారణాలకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

* ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూర్ రాజ్...



**ఎల్కతుర్తి మార్చి 1( ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థలలో కుల పరమైన వివక్ష భరించలేక దళిత విద్యార్థులు బలవన్మరణాలు చెందడం అత్యంత బాధాకరమని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు అన్నారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న దళితులపై కుల వివక్ష కులపీడన అణచివేత తగ్గడం లేదన్నారు గడిచిన సంవత్సర కాలంలో ప్రతిష్టాత్మకమైన జాతీయ ఐఐటీలు ఐఐఎం లాంటి విద్యాసంస్థల్లో18 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి రావడం అత్యంత శోచనీయమన్నారు .

కేంద్ర ప్రభు త్వం అవలంబిస్తున్న విధానాల మూలంగా జాతీయ వి ద్యాసంస్థలలో దళిత విద్యార్థులు కులపరమైన వివక్షను కులపీడన అణచివేతను భరించలేక బలవన్మరణాలకు పాల్పడి వారి తల్లిదండ్రులకు శోకాన్ని మిగిల్చుతున్నారు. సుప్రీంకోర్టు దళిత విద్యార్థుల ఆత్మహత్యలపై పూర్తిస్థాయి లో న్యాయవిచారణ చేసి ఇటువంటి ఘటనల నివారణకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని దళిత విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని వారి బంగారు భవిష్య త్తుకు భరోసా ఇవ్వాలని మన దేశ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని బొంకూరి రాజు కోరారు.

# రెడ్డి సంఘం అధ్యక్షునిగా వంగాల భగవాన్‌రెడ్డి



**ఆత్మకూరు, మర్చి 01 (ప్రజాజ్యోతి)** ఆత్మకూరు రెడ్డి రైతు సహకార సంఘం అధ్యక్షునిగా వంగాల భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి విజేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో భగవాన్ రెడ్డి గెలుపొందాడు. ప్రధాన కార్యదర్శి బరిలో ఎవ్వరు లేకపోవటంతో విజేందర్ రెడ్డి యునాన్మాస్ గా ఎన్నికయ్యాడు. ఈ మేరకు శనివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం మండల ప్రతాప్ రెడ్డి ఇంటి ఆవరణలో నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు వంగాల బుచ్చి రెడ్డి, రేవూరి సంపత్ రెడ్డి, రేవూరి ప్రభాకర్ రెడ్డి, మరియు ఎన్నికల కమిటీ సభ్యులు లేతాకుల సంజీవ రెడ్డి, రేవూరి సుధాకర్ రెడ్డి, జిన్న రామకృష్ణ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, అండ్రు విశ్వేశ్వర్ రెడ్డి, అడ్వకాట్ పిపి రాజమల్లా రెడ్డి తదితరులు నూతన అధ్యక్ష కార్యదర్శులు మరియు కమిటీ ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం అకౌంట్స్, తీర్మానం బుక్స్ నూతన సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో సంఘం అభివృద్ధిపై దృష్టి సారించి రైతులకు తోడ్పాటు అందిస్తూ సంఘాన్ని ముందుకు తీసుకుపోతానని హామీ ఇచ్చారు. రెడ్డి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. రైతులకు ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ పనిముట్లు తదితర అందే విధంగా వివిధ అంశాలపై అధికారులతో మాట్లాడి రైతులకు సహాయం అదే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ రెడ్డి రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాదిగ అమరులకు ఘన నివాళులు

* వారి ప్రాణ త్యాగాలే ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి నాంది
* ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ




**భూపాలపల్లి బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ అమరులకు ఘన నివాళులు అర్పించరు. ఎందరో మాదిగ అమరుల ప్రాణ త్యాగంతోనే వర్గీకరణ సాధించుకున్నామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి నివాళులు అర్పించడం జరిగిందనీ ఆయన అన్నారు.గత 30 సంవత్సరాలు ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మాదిగలు ఈరోజు 98 శాతం వర్గీకరణ సాధించుకున్నామని ఇంకా రావాల్సిన రెండు శాతం వారి యొక్క స్ఫూర్తితోనే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో వర్గీకరణలు సాధించుకుంటామని తెలిపారు.సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య జ్యోతి ప్రజ్వలన చేస్తూ అమరులకు నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు తూటి చెర్ల దుర్గయ్య అమరులకు మాల వేస్తూ నివాళులు అర్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఎల్లవేళలా మాదిగలు రుణపడి ఉంటారని వారి త్యాగం వల్లనే ఈరోజు వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేమునురి జక్కయ్య, లింగాల సమ్మయ్య, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, సీనియర్ నాయకులు మోతే సాంబయ్య, చేకూర్తి శంకరయ్య, కొలుగూరి రాజయ్య, చకినారపు తారాచంద్, లింగాల సాగర్, లింగాల సుశాంత్, లింగాల కోటి, బెల్లంపల్లి జాషువా, కొలుగూరి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

- జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య



**మరిపెడ, మార్చి01 (ప్రజాజ్యోతి)** భవన నిర్మాణ కార్మికుడు గుడిసె శ్రీను(45) ఆయన తల్లి ఇద్దరు ఒకేరోజు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం వీధిన పడడంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎల్లంపేట గ్రామంలో గుడిసె శీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా గుండెపోటుతో గుడిసె శీను మృతి చెందడం భవన నిర్మాణ కార్మిక రంగానికి ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని ఉప్పలయ్య అన్నారు.వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోగుడిసె శ్రీనుభార్య ధనమ్మ, కొడుకు శ్రీకాంత్, కూతురు శృతి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆలేటి ఉప్పలయ్య, బూర్గుల ఉపేందర్,కోటపాటి గోపి, బూర్గుల వెంకన్న,తోపాటు మండల నాయకులు భూక్యా ముత్తయ్య, సురబోయిన బిక్షం,కొమురే వీరయ్య, పఠాన్ రంజాన్,పరశురాములు,రాజు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర పెరిక కుల సంఘం లీగల్ అడ్వైజర్‌గా అల్లం నాగరాజు

**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** వరంగల్ కు చెందిన ప్రముఖ న్యాయవాది అల్లం నాగరాజు ను తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం లీగల్ అడ్వైజర్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మద్దా లింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత 20 సం.లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ చాలా క్లిష్టమైన కేసులను కూడా తన ప్రతిభా పాఠవాలతో పరిష్కరిస్తూ అల్లం నాగరాజు మంచి పేరును సంపాదించారు. పెరిక కులస్తుల న్యాయ సంబంధమైన సమ స్యలకు కూడా సలహాలు సూచనలు ఇస్తూ వారికి అండ దండగా నిలుస్తున్నారని, ఇక ముందు కూడా రాష్ట్ర పెరిక కుల సంఘం న్యాయ సంబంధ విషయాలకు లీగల్ అడ్వైజర్ గా అల్లం నాగరాజు సేవలం దించాలని తెలిపారు. ఈ సందర్భంగా అల్లం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర పెరిక సంఘం లీగల్ అడ్వైజర్ గా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మద్దా లింగయ్య మరియు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మారోని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్.

**రాయపర్తి ,మార్చి 01 ,ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంరాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామం శ్రీరామ్ నగర్ తండా లోతేజవత్ మరోని ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ .ఆర్ .ఆర్ .ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ ప్రతినిధులు, బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ గబ్బేట లక్ష్మి యాకయ్య, అశ్రఫ్ పాషాస్థానిక మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య పార్టీ ముఖ్య నాయకులు బాలు నాయక్, ఎనగందుల సామ్రాట్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట మార్చి 1 ప్రజా జ్యోతి :** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన భూతాల వీరన్న ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ గ్రామంలో సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని వివిధ కారణాలతో సంఘంలోని సభ్యులు మరణించినట్లయితే వారి కుటుంబానికి సంఘం నుంచి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భూతాల వీరన్న కుటుంబానికి సంఘం తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెకారి రాజేందర్ గుజ్జుల రవీందర్ జీ, మారుజోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించాలి

* యూరియా కొరతతో రైతాంగం ఇక్కట్లు
* ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి



**మరిపెడ, మార్చ్01(ప్రజాజ్యోతి)** మార్కెట్లో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో మాదిరి యూరియాలు ప్రైవేట్ డీలర్లకు కేటాయించాలని ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరిపెడ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివా సరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు.యాసంగి సమయంలో రైతులకు అవసరమయ్యే మేరకు యూరియాను ప్రభుత్వ అం దుబాటులో ఉంచిందని అయితే సొసైటీల ద్వారానే యూరియా సరఫరా జరుగుతూ ఉండడంతో సమయానికి రైతులకు యూరి యా అందడం లేదని అన్నారు. దీనివల్ల రైతులు పంట నష్టపో యే ప్రమాదం వస్తుందని,మరో 15 రోజులపాటు యూరి యాకు డిమాండ్ ఉండాలన్న సమయంలో సబ్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ తో పాటు గా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

## వాయిదా పడ్డ పద్మశాలి గ్రామ, మండల కమిటీ ఎన్నిక



**శాయంపేట, మార్చ్ 1 ప్రజా జ్యోతి :** పద్మశాలి కుల గ్రామ, మండల కమిటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు హనుమకొండ పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య తెలిపారు. వాయిదా పడిన గ్రామ, మండల కమిటీలను ఈ నెల 9వ తారీఖున వేయనున్నట్లు తెలియజేశారు. గ్రామ, మండల కమిటీ ఎన్నికలకు పద్మశాలి యువకులు, నాయకులు 9వ తారీఖున జరిగే ఎన్నికకు గ్రామ, మండల పద్మశాలీలు తొమ్మిదవ తారీకు ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ కమిటీ మెంబర్ భాసని చంద్ర ప్రకాష్, జిల్లా పద్మశాలి సంఘ జనరల్ సెక్రెటరీ పాశి కంతి రాజేంద్రప్రసాద్, యువజన నాయకుడు బిల్లా యాదగిరి, నాయకులు కందగట్ల రవి,దిడ్డి రమేష్, సామల మధుసూదన్, వావిలాల వేణుమాధవ్, బాసని లక్ష్మీనారాయణ, సామల రవీందర్, వంగరి సాంబయ్య, బాసని రవి, మార్కండేయ, చిందం రవి, గుర్రం అశోక్, పద్మశాలి కుల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చికిత్స శిబిరం

**శాయంపేట మార్చి 1 ప్రజా జ్యోతి:** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సూరంపేట గ్రామంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరాన్ని నిర్వహించినట్లు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్, సునీల్ ఒక ప్రకటనలలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని అన్నారు. శనివారం జరిగిన వైద్య శిబిరంలో 32 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు గోపు సతీష్, మధుకర్, రైతులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల ఓటు శాతం పెరగడం పట్ల హర్షం

**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రం లో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో




అత్యధిక శాతం ఓటింగ్ నమోదు కావడం పట్ల ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నల్గొండ లోని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రులు నియోజకవర్గాల్లో ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మా యొక్క విజ్ఞప్తిని మన్నించి ఎక్కువ ఓటింగ్ శాతం నమోదు అయ్యేలా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ని కోరిన వెంటనే అనుమతి ఇచ్చినందుకు సహాయ సహకారాలు అందించిన రిటర్నింగ్ ఆఫీసర్లకు, పోలీసు శాఖాదిపతులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ జనరల్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి ధర్మరాజు కి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆరు నెలలుగా అందని జీతాలు.. విలవిలలాడుతున్న సంచార పశు వైద్య సిబ్బంది



**తుంగతుర్తి, మార్చి 1,(ప్రజాజ్యోతీ):** గత ఆరు నెలలుగా గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవులకు సేవ చేస్తున్న సిబ్బందికి జీవితాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. 1962 వాహనం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఫోన్ చేయగానే గ్రామీణ ప్రాంతాల్లో ఏ గ్రామానికి అయినా తాండాకైనా వెళ్లి మూగజీవుల వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జీతాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక సంచార వాహనంలో ఒక డాక్టరు, వెటర్నరీ అసిస్టెంట్, డ్రైవర్ తో పాటు ,మరో అసిస్టెంట్. ఇలా నలుగురు సిబ్బంది ఒక సంచార వాహనంలో పని చేస్తూ ఉంటారు . ఉదయం 7 గంటల నుండి ఎన్ని కేసులు వచ్చినా వాటన్నింటినీ అదే రోజు ఎంత లేట్ అయినా పూర్తి చేస్తూ ఉంటారు.ఇలాగ ఇంటి దగ్గరికి వచ్చి వైద్య సేవలు మూగజీవులకు అందించే సిబ్బందికి ప్రభుత్వం నెల నెల జీవితాలు అందించాల్సిన అవసరం ఉంది.ఒక్క నెల రోజులకే గీతాలు రాకపోతే నానా అవస్థలు పడే నేటి రోజులలో ఏకంగా ఆరు నెలలు జీతాలు అందక నిత్యావసర వస్తువులకు, పాలు, కరెంట్ బిల్లు, తమ పిల్లల పాఠశాలల ఫీజులో కట్టలేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మూగజీవులకు1962 ద్వారా సేవ చేస్తున్న సంచార వైద్య సిబ్బందికి జీతాలు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరులకు నివాళి

**చివ్వెంల మార్చి 01(ప్రజా జ్యోతి):** మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకొని శనివారం మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



విచ్చేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంగల సతీష్ మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకొని జాతి కోసం వారు చేసిన త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోలేమన్నారు.అనంతరం వారి చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మోలుగురి సునీల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు భాషపంగు బుచ్చిబాబు,మాదిగ సీనియర్ నాయకులు అమ్మయ్య,దాసు,ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్,వీరన్న,లక్ష్మణ్,వెంకన్న,లింగయ్య,వరుణ్,చిన్న అమ్మయ్య,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నా పత్రాలు

**తుంగతుర్తి,మార్చి 1, (ప్రజా జ్యోతి):** ఈనెల ఐదు నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్ష ప్రశ్నా పత్రాలు శనివారం తుంగతుర్తి, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల కు చేరుకున్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మరియు తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ కళాశాలను పరీక్షా కేంద్రాలుగా ,తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్స్ కళాశాల ను మరియు తిరుమల సహకార జూనియర్ కళాశాలను కేంద్రాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి

### -ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**దేవరకొండ, మార్చి 01(ప్రజాజ్యోతి )** ప్రతి ఒక్కరు వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ



నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మండలం కమలాపురం వీరభద్ర స్వామి జాతర సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్, కశిరెడ్డి రవీందర్ రెడ్డి,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రమావత్ రమేష్ నాయక్,రేపని ఇద్దయ్య, మునికుంట్ల మునిదర్ రెడ్డి, బాదేపల్లి పులిరాజ్, బోడ్డుపల్లి కృష్ణ, మకం చంద్రమౌళి,రమావత్ తులిసిరం, పొట్ట మధు,వద్య బాలు, మడం రాములు,బాబా, గుండాల వెంకట్, జానీ, రత్న వత్తు దేవోజి శారద జట్టి శంకర్ శిరీష, సాయి మల్లికార్జున్,లక్ష్మణ్, వడ్త్య గణేష్,అభి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

### -తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి

**హుజూర్ నగర్, మార్చి 01 (ప్రజా జ్యోతి):** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం




రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం హుజూర్నగర్ తాహసిల్దార్ నాగార్జునరెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని,దీంతో రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.నేటికి రాష్ట్రంలో వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని,ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతుబంధు మూడు ఎకరాల వరకు వేసామని ప్రకటన చేస్తున్న అరఎకరం,ఎకరంవారికి కూడా చాలామందికి డబ్బులు జమ కాలేదన్నారు.కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని నెలలు గడుస్తున్నా 500 బోనస్ నేటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చి రైతులకు కంట కనిరే మిగిలిందని,క్వింటాకు 25 వేల అందించే విషయంలో ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. పిఎసియస్ ల్లో దొడ్డురకం యూరియా,పురుగు మందులు సరిపడా అందుబాటులో లేవన్నారు. ఈకార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వట్టేపు సైదులు,పోసనబోయిన హుస్సేన్, పిఏసిఎస్ డైరెక్టర్ ఇందిరా లక్ష్మి, రైతు సంఘం నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు,రేపాకుల వెంకన్న,గణపవరపు శ్రీను,చిన్నం వీరమల్లు,పంగా వెంకటి తదితరులు ఉన్నారు.

# పట్టణ భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవిందు,సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్

**సూర్యాపేట టౌన్ మార్చి 01(ప్రజాజ్యోతి):** పట్టణ ప్రాంతాలలో నివాసముంటున్న భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్,సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలందరికీ ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న భూమిలేని పేదలకు మాత్రమే ఈ పథకానికి అర్హులని చెప్పడంలో అర్థం లేదన్నారు.పట్టణంలో ఉన్న నిరుపేదలు పేదలు కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొని పట్టణంలో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేసే చర్యలు చేపట్టాలని కోరారు.లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.పట్టణ ప్రాంత పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీని అమలు చేయాలని కోరారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి కి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య,వట్టే



ఎర్రయ్య,మాధగోని మల్లయ్య,నాయకులు ఏర్పుల సైదమ్మ,నల్ల మేకల రామ్ కుమార్,బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు



సవ్యంగా నిర్వహించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులతో తన చాంబర్లో సమావేశమై కౌంటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు విధానం, తదితర అంశాలపై తెలియజేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న టేబుళ్లు, చెల్లుబాటు అయ్యే ఓట్లు, కానీ ఓట్ల గుర్తింపు, తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు.



ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఓట్ల లెక్కింపును నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం సజావుగా జరిగేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్, వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్,అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవద్వజ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మీలా మహదేవ్ దంపతులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో 3 రోజులపాటు జరగనున్న జీవద్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా మొదటి రోజు శనివారం సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్,విజయ కుమారి దంపతులు శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకొని జీవద్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు అమ్మవారి ప్రతిమ,శేష వస్త్రం,పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు.వేద పండితులు ఆశీర్వచనాలు





అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న జరుగు జీవద్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కమిటీ పబ్బా ప్రకాశరావు,నరేంద్రుని విద్యాసాగర్ రావు,దేవరశెట్టి సోమయ్య,మహంకాళి ఉపేందర్,ముదిరెడ్డి లింగారెడ్డి,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య,ఉగ్గం రాములు,జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కక్కిరేని చంద్రశేఖర్ మహిళా భక్తులు కక్కిరేని పద్మ,కర్నాటి సూర్య కళ,మహంకాళి కవిత,గోపారపు స్వరూప రాణి,ముదిరెడ్డి ప్రభావతి,బచ్చు నీరజ,ఓరుగంటి కరకరత్నం,జగదీశ్వరి,బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి





సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు. డిస్కోర్స్ అంటే ఏంటి?అని ప్రశ్నించారు. ఇది గ్రామర్ లో ఒక భాగమని, డిస్కస్ అనే పదం ద్వారా డిస్కోర్స్ అనేది వచ్చిందని, అంశాల పై చర్చను డిస్కోర్స్ అంటారని తెలిపారు. విద్యార్థినులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు పుస్తకాలను ,వార్తా పత్రికలను బాగా చదవాలని, ప్రత్యేకించి సంపాదకీయాలను చదవాలని ఆమె సూచించారు. అలాగే రోమిల్లా థాపర్, ఇందిరాగాంధీ వంటి మంచి ఉన్నతమైన వ్యక్తులు, ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ,కుటుంబానికి చేయూతగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె జర్నలిజం, క్రోమోజోమ్స్, తదితర అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వంటగదిని, డైనింగ్, పరిసరాలను పరిశీలించి వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అపరిశుభ్రత కారణంగా ఏ ఒక్క విద్యార్థిని ఆసుపత్రి పాలు కాకుండా చూడాలని, బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ వాడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కాగా హాస్టల్ కు గ్యాస్ స్టవ్ లు కావాలని ప్రిన్సిపాల్ కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షాహిన్ షేక్,ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చదువుకుంటే అన్ని రంగాలలో లక్ష్యం సాధించొచ్చు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి):** మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారని అన్ని రంగాలలో లక్ష్యం సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు చదువుకోవాలని, ఐకమత్యంగా ఉండాలని ఆమె అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ టైలరింగ్ లో



శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఇంటి



పనులు చేస్తూ టైలరింగ్ నేర్చుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. కుటుంబంలో మహిళలు బాగా చదువుకుంటే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, వయసుతో చదువుకు సంబంధం లేదని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహించేవారు సైతం 50 సంవత్సరాల తర్వాత చదువుకొని కంపెనీలను ప్రారంభించి సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు చాలా మంది ఉన్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పైకి ఎదగాలని చెప్పారు. ఇది చదువుద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఇందుకు పుస్తకాలను బాగా చదవాలని, తాను సైతం తెలంగాణ ఉద్యమంపై అవగాహన కోసం అనేక పుస్తకాలు చదివానని తెలిపారు. కాగా దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్లు నేర్చుకునేందుకుగాను మిషన్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, 30 మందికి కుట్టు మిషన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, తదితరులుఉన్నారు.

## పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ తీగలకు ఓ గిరిజన మహిళ మృతి

– ఘటన స్థలాన్ని సందర్శించిన కామారెడ్డి ఏఎస్పి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 1.** అడవి జంతువుల బారి నుంచి పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ తీగలకు ఓ గిరిజన మహిళ బలైంది. ఈ ఘటన మాచారెడ్డి మండలం లచ్చ పేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాకు చెందిన లావుడ్యా పొరలి(50) అనే మహిళ పంట పొలం వద్ద విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. ఘటనా స్థలాన్ని కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డి, సిఐ రామన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ సందర్శించారు. మృతురాలు ఇంటి నుంచి లచ్చపేట శివారుకు ఎందుకు వెళ్లిందనే వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## 25 వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

– అనీమియాగ్రస్తునికి ఓ నెగిటివ్ రక్తం అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు (78) ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది,డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్రమేనని,ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ,ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## నలంద కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం






**ఎల్లారెడ్డి మార్చి -1( ప్రజా జ్యోతి)** ఉన్నత చదువులకు ఇంటర్మీడియట్ తొలిమెట్టు అని కళాశాల ప్రిన్సిపాల్ సంగ్రామ్ నాయక్ అన్నారు. అనంతరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పనిలోనూ ప్రయత్నం లోకం లేకుండా పట్టుదలతో ముందుకు నడిస్తే విజయం తానుగా సొంతమవుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు విద్యాపరంగా ఆసక్తికరమైన అంశాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా కృషి చేయాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా జీవితాన్ని మలుచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావలసింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని వారి కోరికలకు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పైనుంచి ఉత్తేజంతో ముందుకు కొనసాగాలని తెలియజేశారు. కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భవితరాలకు పునాది వేస్తుందని ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనం గా ఉండాలని ఎటువంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి కేరింతలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భూమయ్య, రాజు, ఆదర్శ్, అనిత, రమిత, తదితరులు పాల్గొన్నారు.

## అంబరన్నంటిన యూనిక్ పబ్లిక్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు



**రెంజల్, మార్చ్ 01(ప్రజాజ్యోతి ):** రేంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల యూనిక్ పబ్లిక్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం రోజున అంబరానంటాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగం మరియు యోగ, సంస్కృతిక,కార్యక్రమాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రేంజల్ ఎస్సై సాయన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రమశిక్షణ పెద్దలను గౌరవించడం లాంటి పలు అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ విద్యార్థులు చదువుకొని తమ యొక్క తల్లిదండ్రుల పేరు నిలబెట్టి అలాగే రాబోయే తరాలకు కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు తమ యొక్క ప్రతిభను నృత్యాలరీత్యా, మరియు నాటకాలరీత్యా,పలు రకాల లో సూచించి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రవేట్ పాఠశాల యాజమాన్యలు మరియు హాజీ ఖాన్, సద్దాం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రీచ్ మైండ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

– ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 01** పిట్లం మండల కేంద్రంలోనీ రీచ్ మైండ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రావీణ్యాలతో స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను,ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతలను ప్రదర్శలను తిలకించడానికి వచ్చిన రీచ్ మైండ్ యాజమాన్యానికి,ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఇందులో చంద్రయాన్, హైడ్రో ఎలక్ట్రికల్ డామ్,సోలార్ సిస్టం,ఇండియా గేట్, తాజ్ మహాల్, ఎలక్ట్రిక్ సర్క్యూట్ వంటి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రీచ్ మైండ్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.... దేశ అభివృద్ధిలో విజ్ఞానశాస్త్రం కీల పాత్ర వహిస్తుందని ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.





## పట్టపగలు నడిరోడ్డుపై భర్త భార్యను చంపి భర్త ఆత్మహత్యయత్నం





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. పట్టణంలోని ఆర్.బి నగర్ కు చెందిన నర్సింలు,మహేశ్వరి భార్యాభర్తలు. నర్సింలు చౌరస్తాలో గల సులబ్ కాంప్లెక్స్ లో పని చేస్తున్నాడు. భార్యాభర్తల మధ్య తరచు డబ్బుల గురించి వివాదం నడుస్తున్నట్టుగా తెలుస్తోంది. డబ్బుల విషయమై కోపోద్రుక్తుడైన నర్సింలు శనివారం చౌరస్తా వద్ద ఉన్న మహేశ్వరితో వాగ్వాదం పెట్టుకోగా వెంట తెచ్చుకున్న చాకుతో మహేశ్వరి గొంతు కోసాడు. ఆపై తన కడుపును కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే నర్సింలును జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో నిజామాబాద్ కు తరలించారు. ఎఎస్పీ చైతన్య రెడ్డి,సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. హత్యకు పాల్పడిన చాకు,ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. పట్టణ సిఐ చంద్రశేఖర్ ను వివరణ కోరగా కుటుంబ కలహాలతో హత్య చేసినట్టుగా ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

### ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా

## ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాలలో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీ లు ప్రక్క మండలం నుండి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



**రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఎస్సీ వర్గీకరణ సాధనలు ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరవీరులకు జోహార్లు మీ త్యాగాలను వృధా కానీవ్వము రామారెడ్డి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెనుగుర్తి రాజనసయ్య, ఉపాధ్యక్షులు కస్తూరి శైలజ మాదిగ, జాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ సాధనలో ప్రాణాలు విడిచిన మాదిగ అమరవీరు లకు యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుంది. నేడు మార్చ్ 1-2025 రోజున అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మాదిగ అమరవీరులకు ఘనంగా ని వాళ్ళు అర్పించడం జరిగినది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సి ఏ, బి, సి, డి, వర్గీకరణ అయ్యేంతవరకు పోరాటం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పెనుకుర్తి రాజనర్సయ్య, ఉపాధ్యక్షులు కాస్తూరి శైలజ రామ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాణాపురం లావణ్య, పద్మ గ్రామ కమిటీ అధ్యక్షులు, ముట్రాప్ ఎల్లయ్య,మా ఊరి గళ్ళ నవీన్ బాల్రాజు మహేందర్ కే సాయిలు శైలేష్ శేఖర్ రాజేందర్ దుబ్బాక లక్ష్మీనారాయణ రాజనర్సు మాదిగ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఓవర్ లోడ్‌తో బాధపడుతున్న రైతులకు ఆదరణ

– ట్రాన్స్కో ఎస్ ఈ మాజీ జెడ్పీటీసీ పడగల రాజేశ్వరరావు





**రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి)** రైతులను ఆదుకున్న ట్రాన్స్కో ఎస్ ఈ,ఆరుగాలం కష్టపడి పంట పండించుకునే రైతులకు రబీ లో ట్రాన్స్ఫార్మర్ పలు మార్లు కాలిపోవడం రైతులకు ఇబ్బందిగా మారిన సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ అందజేయాలని అధికారులకు మొరపెట్టుకున్న, స్పందించక పోవడంతో మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, జిల్లా విద్యుత్ అధికారి ఎస్సీఈ కి, చరవాణి ద్వారా నాలుగు గంటల్లో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ను అందించిన సంఘటన శనివారం రామారెడ్డి మండలం మోసంపూర్ గ్రామం లో చోటు చేసుకుంది. దీంతో ఆ అధికారికి ఆ గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. మోషన్ పూర్ గ్రామంలో ఎస్ ఎస్ 3 ట్రాన్స్ఫార్మర్ గత ఏడాది నుంచి ఓవర్ లోడ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ కింద 15 మంది రైతులు ఉండగా మోటార్లు చాలు చేస్తే ఫెస్ వైరు పోయి మరోపక్క ట్రాన్స్ఫార్మర్ పలుమార్లు కాలిపోయింది. దీంతో రైతులు 63 నుంచి 100కు పెంచాలని గత ఏడాది నుంచి మొరపెట్టుకున్న ఫలితం దక్కలేదు. దీంతో గత్యంతరం లేక ఎండిన పొలం కర్రలతో సదాశివ నగర్ ఉమ్మడి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ను కలిశారు. తమకు ట్రాన్స్ఫార్మర్ ఇప్పించి పంటలను కాపాడాలని కోరారు. దీంతో ముందుగా రామారెడ్డి మండల ఏఈ తో మాట్లాడారు. అయినా ఫలితం దక్కకపోవడంతో డిఈ, తో మాట్లాడారు. రైతుల బాధ తీర్చకపోవడంతో శనివారం రైతులు మళ్లీ కామారెడ్డి లో ఉన్న మాజీ జెడ్పిటిసి ని కలిశారు. దీంతో ట్రాన్స్కో ఎస్సీ శ్రావణ్ కుమార్ కి ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడమే కాకుండా, ఎండిపోతున్న పొలాల ఫోటోలను కూడా పెట్టారు .దీంతో స్పందించిన ఎస్సీ ఇలాంటి సమస్యను తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధికారులపై మండిపడి నాలుగు గంటల్లో ప్రభుత్వ వాహనంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ మోశంపూర్ కు పంపి రైతులను ఆదుకోవడంతో రైతుల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎండిపోతున్న తమ పంటలను మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ట్రాన్స్కో ఎస్సీ శ్రావణ్ కుమార్ ప్రాణం పోశారని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతుల సమస్యలపై కిందిస్థాయి అధికారులు స్పందించి పనిచేస్తే ఇలాంటి ఇబ్బందులు రావని రైతులన్నారు. దీంతో వెంటనే ట్రాన్స్ఫార్మర్లు చూసిన రైతులు ఆనందాన్ని ఆపుకోలేక కామారెడ్డి లోని ట్రాన్స్కో కార్యాలయానికి మాజీ జెడ్పిటిసి ని తీసుకెళ్లి ఎస్సీ శ్రావణ్ కుమార్ కు శాలువాతో సన్మానించారు.

### 4తరగతి 8తరగతి

## విద్యార్థిని విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్ట్‌లు

– ఎంఎల్‌హెచ్ పి ప్రీతి



**(ప్రజా జ్యోతి) బీర్కూర్ మార్చ్ 1** కామారెడ్డి జిల్లా, బీర్కూర్ మండల కేంద్రంలోని, బరంగి ఏడిగి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్టులు చేశారు. చదువుకున్న విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా ఎమ్ ఎల్ హెచ్ పి, ప్రీతి.. ఎనీమియా మరియు వ్యక్తిగత హైజీనికు గురించి తెలియజేశారు, వాటికి సంబంధించిన మందులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కావ్య,హెచ్ఎం అశోక్, ఆశా వర్కర్ మారూబాయి,సంతు మారుతి తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న

## మేకల విట్టల్, భాను ప్రకాష్




**(ప్రజా జ్యోతి ) ఆర్ సి,బీర్కూర్ మార్చ్ 1.** మూడు రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్తో మూడు ఇల్లు దగ్ధమైన విషయం తెలుసుకున్న, రిటైర్డ్ టీచర్ మేకల విట్టల్, ఎంపీడీవో భాను ప్రకాష్, బాధితులకు శనివారం, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బీర్కూర్ బస్వేశ్వర్ మందిర్ దగ్గర పిడుగు శాంతవ్వ, గంగామణి మరియు సాయవ్వల మూడు పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైనందున వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున వంట సామాగ్రి మరియు ఎంపీడీఓ భానుప్రకాష్ 3000రూపాయలు, మేకల విట్టల్ రిటైర్డ్ టీచర్ 3000రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఆతీఎం% అధ్యక్షులు షేర్ల విజయ్ ఎంపీవో మైబూబ్, శ్రీకాంత్,%యతీ% అసిస్టెంట్ ప్రకాష్, కిరణ్ పిడుగు బసంత్ పాల్గొన్నారు.

### చదువుతో పాటు విద్యార్థులకు

## ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** శుక్రవారం రాత్రి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం 6 గంటలకు యోగా చేస్తున్న విద్యార్థులతో పాటు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులకు యోగా, వివిధ గేమ్స్ ఆడించాలని సూచించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పలువురు విద్యార్థులకు ఐఐటి ఆన్లైన్ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులతో మాట్లాడారు. ఆన్లైన్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఐఐటి లో సీటు సాధించాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ రఘు యున్నారు.

### పారిశుధ్య కార్యక్రమాలు

## పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** బిక్కునూర్ లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, ప్రతీ రోజూ గ్రామంలోని చెత్తను సేకరించాలని, అదేవిధంగా ఇంటింటి చెత్తను తడి పొడి విడివిడిగా సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న డాబా హోటల్ వద్ద చెత్తను తొలగించాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనం ను పరిశీలించి వేసవి దృష్ట్యా చెట్లకు నీళ్ళు పోయాలని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రకటన ఉన్న చెట్లకు కలెక్టర్ నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకం అమలు చేయాలి




**సిద్దిపేట ప్రజాజ్యోతి :** పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించే విధంగా పంటల బీమా పథకం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడారు. వరి పంటకు దోమపోటు, అగ్గి తెగులు, వడగండ్ల వారాలతో కోలుకోలేని విధంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పంట బీమా అమలు చేయకపోవడం వల్ల అప్పుడు రైతులు ఎంతో నష్టపోయారని గుర్తు చేశారు. పంటల బీమా పథకం అమలులో ఉంటే రైతు ప్రభుత్వం దయదాక్షిన్యాల పైన ఆధారపడాల్సిన అవసరం లేకుండా తన హక్కుగా పూర్తి నష్టపరిహారం పొందుతాడని పంటల బీమా పథకం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంటల వల్ల నష్టంతో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు. రాష్ట్రంలో పంట రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట నష్టం జరిగినప్పుడు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకునే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొత్క్ లక్షమయ్య, యాదం రావు, సంతోష్ రెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ పోరాటంలో అసువులు బాసిన అమరులకు నివాళులు



**తొగుట మార్చ్ 01( ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అభిమాన సంఘం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ శనివారంఅంబేద్కర్ చౌరస్తాలో మాదిగ జాతి కోసం అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ పోరాట స్పటిమా ఆయన జీవితం జాతికి అంకితం ఇచ్చారని అలాంటి మహా నాయకుడు మాదిగ జాతిలో పుట్టడం గర్వకారణం అని అన్నారు. మాదిగ జాతి ఆత్మ గౌరవ పోరాటంలో అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్టు తెలిపారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఆయన పిలుపే శిరోధారంగా భావించి ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో అనేక కార్యక్రమాలు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జరగడం దానికి ప్రతి ఒక్కరు సానుకూలంగా ఉద్యమానికి సమయం కేటాయించడం జతి ప్రతి బిడ్డ బాధ్యత అని గుర్తు చేశారు కార్యక్రమంలో నాయకులు మచ్చ అకారం పరుశురాముడు మాదిగ అకారం నాగరాజు మాదిగ అకారం కృష్ణ అకారం రమేష్ సాయిలు నాగరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

* సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



**తొగుట మార్చ్ 01( ప్రజాజ్యోతి ):** మండలంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గత ఏడాది ప్రారంభించి ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేసారు.తొగుట మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల రైతులు పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ఇక్కడికి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులెవరు ప్రైవేటు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే వరకు వేచి ఉండాలని సూచించారు.గత సంవత్సరం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతుల పక్షాన సొసైటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి,మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ జనవరి నెల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

* జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్న టీచర్స్, హెల్పర్స్
* గ్యాస్, కూరగాయలు బిల్లులు కూడా ఇవ్వాలి, యాప్స్, ఫోన్స్ సమస్య పరిష్కరించాలి
* అంగన్వాడి యూనియన్(సీఐటీయూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి
* సీఐటీయూ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ కి వినతి
* టెక్నికల్ సమస్యతో రాలేవు, వెంటనే వస్తాయన్న జాయింట్ డైరెక్టర్



**జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** ఐసిడిఎస్ ప్రాజెక్టులోని టీచర్లు హెల్పర్లకు జనవరి నెల వేతనం ఇప్పటి వరకు రాకపోవడంతో టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవు తున్నారనీ, కేవలం అంగన్వాడి సెంటర్లపై ఆధారపడి పని చేసే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు వేతనం రాకపోవడంతో ఇబ్బందికరంగా మారిందనీ, కావున తక్షణమే వేతనాలు ఇప్పించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరబాద్ లోనీ ఐసీడీ ఎస్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భగా జయలక్ష్మి మాట్లాడుతూ పోరాడితేనే డిసెంబర్ నెల వేతనాలు వచ్చాయి. జనవరి నెల వేతనం ఇంకా రాకపోవడం ఏంటని, టెక్నికల్ సమస్య ఉంటే డిసెంబర్ నెల ఎలా వచ్చాయని, జనవరి కూడా రావాలి కదా అని అన్నారు. ఇప్పటి వరకు వేతనము ఎందుకు రాలేదని అధికారులను అడిగితే ఏపీజీవీబీ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారినందున ఐఎఫ్ ఎస్సి కోడ్ వల్ల ఆలస్యం అవుతున్నాయని సమాధానం చెబుతున్నారే తప్ప ఇప్పటి వరకు వేతనాలు రావటం లేదు. ఇదే రకంగా ప్రతి సంవత్సరం కూడా జహీరాబాద్ ప్రాజెక్టు టీచర్లకు, హెల్పర్లకు మార్చి లేదా ఏదో ఒక వేతనాలు నెల ఆలస్యంగానే రావడం జరుగుతుంది. కావున వెంటనే పై అధికారులు చొరవ తీసుకోని తక్షణమే వేతనాలు వచ్చే రకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే రకంగా కూరగాయలు, గ్యాస్ బిల్లులు, మినీ సెంటర్ వాళ్లకు పెరిగిన వేతనాలు ఇవ్వాలనీ, ఫోన్స్, యాప్స్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాణి, నాయకులు జగదాంబ, సబితా, అంజమ్మ, నాగమణి, బుజ్జమ్మ శోభ, బుజ్జమ్మ తదితరులున్నారు.

# నల్లవాగు ప్రాజెక్టులోని నీటిని రైతులకు అందేలా చూడాలి



గుర్రపు మచ్చేందర్

**సిర్గాపూర్ మార్చి 01(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ, రైతులు నీటి కొరతతో తమ పంటలను ఎండబెట్టాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతూ...జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఆధ్వర్యంలో నల్లవాగు ప్రాజెక్టు ఆనకట్టపై ప్రత్యేకంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు మచ్చేందర్ మాట్లాడుతూ...నాలుగు గ్రాములకు నీరు అందేలా చూడాలన్నారు. నల్లవాగు కాలువ నుండి నాలుగు గ్రామల పంటకు నీటి కొరత ఉందని కృష్ణపూర్, మార్డి, ఇంద్రనాగర్, కల్హేర్ జొన్న పంట కొరకు నీటిని విడుధల చెయ్యాలన్నారు. నీటి విడుదల కొరకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష కుమార్ షట్కర్ ని రైతులకు ఆడుకోవాలన్నారు. రైతే దేశానికి వెన్నుముక్క లాంటి వారన్నారు. నల్లనాగు ప్రాజెక్టుకి 4000 ఎకరాల పంట ఉండగా దానికి 2500 ఎకరాలు జొన్న పంట ఉందన్నారు. ఒకొక్క రైతు ఒక ఎకరానికి సుమారు 20-25 క్వింటల్ పంటను పందిస్తారన్నారు.రైతులకు తక్షణ సాయం అందించాలని, ప్రాజెక్టు నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని, రైతులకు తక్షణ సహాయం అందించాలని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీరు అందక రైతుల పంట నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రైతుల పంటకు నీరు అందేలా అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ ఎలాంటి రాజకీయం కాదని రైతుల కొరకు మాత్రమేనని గుర్రపు మచ్చేందర్ అన్నారు. మాజీ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రేనాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, నాగిరెడ్డి, అనుమల తుకారాం, గుఱ్ఱపు నర్సింలు, పరశురాం రెడ్డి, అశోక్, నగేష్, సురేష్, విజయ్ రాజు, కిషన్ సింగ్, శ్రీనివాస్, అభి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం వృధా కావద్దు




**హుస్నాబాద్, మార్చి 01 (ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలు ధారపోసిన మాదిగ అమరవీరుల త్యాగం వృధా కావద్దని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వర్గీకరణ అమలు జరపాలని సీనియర్ అంబేద్కరిస్ట్, మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ అన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అమరవీరుల స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాదెపాక రవీందర్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ అమలు జరగడం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగాన్ని మర్చిపోకుండా ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు కొలువురు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, కండే సుధాకర్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు ముఖ్యర సంపత్ కుమార్, బీసీ సం ఘం నాయకులు పిడిశెట్టి రాజు, యాక్టర్ కనకం వెంకట్, అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్ముల సంపత్, బెజ్జంకి బాబు, కొడముంజ రవీందర్, కోతి దేవేందర్, వడ్లూరి తిరుపతి, యూత్ అధ్యక్షులు దొబ్బల అనిల్, వేల్పుల మహేందర్, మొలుగూరి సునీత, బెజ్జంకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 1** మండల పరిధిలోని వెల్మకన్న,, కంచన్ పల్లి గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు . గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# అభినందనీయుడు సిద్దేశ్వర స్వామి

* దత్తగిరి ట్రస్ట్ చైర్మన్ అల్లాడి

**జహీరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి న్యూస్ )** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మహా కుంభమేళా ఉత్సవాలలో దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవలను గుర్తించి అఖిలభారత జూన అఖడ గుర్తించడం అభినందనీయమని బర్దిపూర్ దత్త గిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్త పేర్కొన్నారు. ఆయన ఆస్ట్రేలియా పర్యటనను ముగించుకొని శనివారం దత్తగిరి ఆశ్రమలు పూజలు నిర్వ హించారు. అనంతరం ఆశ్రమ పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ 1008 అవధూత గిరి, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ను ఘనంగా సన్మానించారు. 41 రోజుల పాటు ఆశ్రమం తరఫున కుంభమేళకు వచ్చిన తెలుగు రాష్ట్రాల భక్తులకు పలు సేవలు నిర్వహించామన్నారు. సేవలను గుర్తించిన జూన అఖడ 1008 బిరుదుతో పాటు ఆశ్రమానికి మహామండలేశ్వర పీఠాధిపతిగా నియమించడం హర్షించ దగ్గ విషయమన్నారు. భారతదేశ వ్యాప్తంగా కుంభమేళలు ఎక్కడ జరిగిన దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగు తాయన్నారు.

# అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు



**రాయపోల్ మార్చి1** ప్రజా జ్యోతి. మండల కేంద్రం రాయపోల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను మనజాతి ఎప్పటికీ మర్చిపోదన్నారు.మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణ సాధించామని,వర్గీకరణ సంపూర్ణంగా అమలయ్యేలా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సారద్యంలో మీ యాదిలో,ఆశయాల సాధనలో ముందుకు నడుస్తామన్నారు. అమరవీరులకు నివాళులు అర్పించిన వారిలో మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, మాజీ సర్పంచ్ రామొళ్ళ స్వామి,మండల ప్రచార కార్యదర్శి లక్ష్మన్ గ్రామ అధ్యక్షులు తుడుం స్వామి,నాయకులు నర్సింగారావు,స్వామి, కనకయ్య,నర్సింలు, లక్మయ్య,నాగరాజు,అశోక్,నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఎఫ్ బి ఫాబ్రికేషన్ పరిశ్రమను ప్రారంభించిన ఎస్సై సుభాష్ గౌడ్...

* ఎఫ్బి ఫ్యాబ్రికేషన్ యజమాని మురారి

**మనోహరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో శనివారం, ఎఫ్ బి ఫ్రైబ్రికేషన్ పరిశ్రమను యజమాని మురారితో కలసి స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్, పరిశ్రమను ప్రారంభించారు. పరిశ్రమ ప్రారంభం వల్ల స్థానికులకు ఉపాధి కల్పిస్తాము వాళ్ళ కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉండే పరిశ్రమను ప్రారంభించడం సంతోషకరంగా ఉందని పరిశ్రమ యజమాని మురారి అన్నారు. ఎఫ్ బి ఫైవ్ బి క్రియేషన్ పరిశ్రమ ప్రారంభించడం జరుగుతుందని పరిశ్రమ యజమాని మురారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల రాము యాదవ్, సత్యనారాయణ గౌడ్, నాగరాజు యాదవ్, తుడి యాదగిరి, ఎల్మ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# కృత్య మేళాలో ఆకునూర్ ఎంపీపీఎస్ కు మొదటి బహుమతి



**చేర్యాల ప్రజాజ్యోతి :** బోధనోపకరణాల మేళాను అట్టహాసంగా శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా చేర్యాల పెద్దమ్మగడ్డ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల టీఎల్ఎం మేళాను సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. 32 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సైన్స్, గణిత, ఇంగ్లిష్, ఎన్విరాన్మెంట్ సైన్స్ పై రూపొందించిన పలు అంశాలకు చెందిన ప్రయోగాలను, పాఠ్యాంశాల అంశాలను ప్రదర్శించారు. గణితంలో ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ స్టాప్ మొదటి బహుమతి సాధించగా వారికి సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రంతో పాటు జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ఆకునూరు కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. అయిలయ్య, ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య, ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాబాయ్, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, నరేష్, రాజయ్య, సరోజినిదేవి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# కేతకిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

* భారీగా తరలి వచ్చిన భక్తులు ప్రశాంతంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** మహాశివరాత్రి సందర్భంగా ఝరాసంగం మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. శుక్రవారం ఉదయం అగ్ని గుండం ప్రవేశం, స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, రుద్రస్వాహకార హూమము, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతు లకు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం భక్తజనుల మధ్య స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనీసం స్వామివారి కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించలేదు. ఇవన్నీ ఆలయం తరపున సమకూర్చు కున్నారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రత్యేకంగా మహిళలకు వాయినాలు అందజేశారు. రాత్రికి స్వామిఅమ్మవారల ఉత్సవ మూర్తులను విమానరథంలో బసవేశ్వర మందిరం వరకు ఊరేగించారు. కళ్యాణోత్సవంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఆలయ ఈఓ శివరుద్రప్పస్వామి, ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ప్రముఖగాయకులు దరువు అంజన్నను పరామర్శించిన రాయపోల్ వాసులు

**రాయపోల్ మార్చి1** ప్రజా జ్యోతి ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు. ప్రముఖ కళాకారుడు దరువు అంజన్న తల్లి కమ్మరి లలితమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కు టుంబాన్ని శనివారం రాయపోల్ గ్రామస్తులు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా లలితమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీడీలు చేసుకుంటూ పిల్లలు చదివిపిస్తూ ఎంతో కష్టపడి. గ్రామస్తులతో కలగోలుపుగా ఉండి గ్రామస్తులు ఆదరాభిమానాలు పొందిన లలితమ్మ మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి. మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తుడుం నర్సింగ్ రావు. ప్రకాష్ స్వామి స్వామి. ప్రశాంత్. జోసెఫ్. తదితరులు పాల్గొన్నారు.



## మల్టీ లెవెల్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలి

- రవి కుమార్ యాదవ్
- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు



**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):** లింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ,అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. శనివారం లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపీనగర్ లోని పలు రోడ్లు,మసీద్ బండ గ్రామం లోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం చేసి మల్టి లెవెల్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు కొరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ ప్రాంతంలో రోడ్లు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అని గతంలో కూడా మీకు వినతి పత్రం అందజేశామని మీరు తక్షణమే స్పందించి రోడ్లు మంజూరు చేయవలసిందిగా కోరామన్నారు,అలాగే మసీద్ బండ గ్రామంలోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ పూర్తిగా పాడై శిథిలావస్థకు చేరుకుంది,ఆ ప్రాంతంలో ఒక మల్టి లెవెల్ ఫంక్షన్ ఏర్పాటు చేసినచో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కావున ఫంక్షన్ హాల్ కు సరిపడా నిధులు కేటాయించి వీలైనంత త్వరలో పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేశామన్నారు , జోనల్ కమిషనర్ గారు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు,సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, రాజశేఖర్, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జీ హై స్కూల్ 50 శాతం ఫీజు పెంపును నిరసిస్తూ తల్లిదండ్రుల ఆందోళన



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి01 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్లో గల జీ హై స్కూల్ యాజమాన్యం ఫీజులను 30 శాతం నుండి 50 శాతం వరకు పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ జీ హైస్కూల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు.జి హై స్కూల్ నుండి విద్యార్థుల తల్లిదండ్రులు ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ ర్యాలీగా బయలుదేరి విజయవాడ జాతీయ రహదారి వరకు పెంచిన ఫీజులను తగ్గించాలని జి హై స్కూల్ యాజమాన్య వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన ఫీజులను తగ్గించాలని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరవ తరగతి విద్యార్థుల ఫీజును 66 వేల రూపాయలు నుండి98 వేలకు,9వ తరగతి తరగతి విద్యార్థుల ఫీజును 78 వేల రూపాయల నుండి లక్ష 16 వేల రూపాయలకు పెంచడం జరిగిందని,స్లాబు విధానం అమలు చేస్తున్నామంటూ ఒక్కో తరగతి నుండి ఒక్కో విధంగా ఫీజు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల కష్టార్జితాన్ని జలగల్లా పీల్చిసొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు.ఫీజుల పెంపు విషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదనివారు వాపోయారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎక్కడ రాజు పడే ప్రసక్తే లేదు

- హెచ్ఎండిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎక్కడా రాజపడే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండిఏ అధికారులతో పార్కులు, చెరువుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా కాముని చెరువు, మలేషియన్ టౌన్షిప్ వద్ద ఐదు ఎకరాలు, అలాగే 15వ ఫేస్ చిత్తారమ్మ టెంపుల్ దగ్గర ఖాళీ స్థలము, 9వ ఫేస్ లోని 2 ఎకరాల ఖాళీ స్థలాన్ని హెచ్ఎండిఏ పరిధిలో తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. అంతే కాకుండా, సున్నం చెరువు, నల్ల చెరువు కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు తగిన సూచనలు చేసి వాటి భద్రత కూడా పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. గతంలో నిర్మించిన పార్కుల అభివృద్ధి నేడు కుంటు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికారులు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని "శ్రీ శక్తి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్"కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణారావు అనే కార్మికుడు పని చేస్తూ ఉండేవాడు. కార్మికుడు ఆ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదశవత్తు గుండెపోటు రావడం తో అక్కడి కంపెనీ యజమాన్యం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు. కృష్ణారావు కుటుంబ సభ్యులు సారి షాక్ గురై అతని భార్య పిల్లలు కుటుంబ సభ్యులందరూ గుండె పగిలేలా బాధపడ్డారు. కంపెనీ యాజమాన్యం కృష్ణారావు అనే కార్మికునీ కుటుంబానికి తగిన న్యాయం చేయకపోవడంతో, కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్,కు స్థానికంగా ఉన్న నాయకులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన రవి సింగ్ స్థానిక బిజెపి నాయకుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ చైర్మన్ నవీన్ రెడ్డి, తో కలిసి మేనేజ్ మెంట్ తో మాట్లాడి చనిపోయిన కార్మికుని కుటుంబానికి తగిన న్యాయం జరగాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పించాలని పలుమార్లు యజమాన్యంతో చర్చించి రూ. 9,00,000/- లక్షల రూపాయలు ఇప్పించారు. మరణించిన కార్మికుడు కృష్ణారావు కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేసిన మీ పెద్దలందరికి మా కుటుంబ సభ్యుల తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో కుళ్ళిపోయిన గుడ్లు


**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 01 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని వితలాపూర్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు,బాలింతలకు పౌష్టికాహారం కోసం బాలామృతం పథకం ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తుంది.అలాంటి కోడి గుడ్లు పూర్తిగా కుళ్ళిపోయినా గుడ్లు పంపిణీ చేసిన ఘటన మండల పరిధిలోనీ వితలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.కొన్ని ఏజెన్సీల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు కోడిగుడ్లను ప్రభుత్వం సరఫరా చేస్తుంది.వితలాపూర్ గ్రామంలో గుడ్లను అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు పంపిణీ చేశారు.వాటిని ఇంటికి తీసుకు వెళ్లిన గర్భిణీలు గుడ్లను తినడానికి చూడగా గమనించిన గర్భిణీలు వాటిని పగలగొట్టి చూడగా వాటి నుండి దుర్వాసన,అవి కుళ్లిపోయి ఉండడం గమనించిన లబ్ధిదారులు వాటిని అంగన్వాడీ టీచర్ దృష్టికి తీసుకెళ్లగా గుడ్లు అక్కడినుండి వస్తే నాకేం సంబంధం అని గ్రామస్తులకు సమాధానం ఇవ్వడం జరిగింది.ఒకవేళ కుళ్ళిపోయినా గుడ్లను గమనించకుండా గర్భిణీలు, మా పిల్లలు తింటే మా పిల్లలకు, కుటుంబ సభ్యులకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యతులు అని గ్రామస్తులు ప్రశ్నించారు.

ఈ విషయం పై సంబంధిత అధికారులు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీలు నాణ్యమైన గుడ్లు సరఫరా చేయకపోవడం వలన లేక అంగన్వాడి కేంద్రాల్లో చాలా రోజులుగా నిల్వ ఉంచడం వలన అనే దాని పైన అధికారులు సందర్శించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.అదేవిధంగా ఇప్పటికైనా నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

నాసిరకమైన కుళ్ళిన గుడ్లు పంపిణీ,సరఫరా చేస్తున్న ఏజెన్సీ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- చిత్రపటాలకు నివాళి • బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు




**బషీరాబాద్ మార్చి 1 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆఫీస్ నందు జిల్లా ఉప అధ్యక్షుడు బి. కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనమైన నివాళి అర్పించడం జరిగింది ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షు కృష్ణ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవిన్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మాదిగలకు మరియు ఉప కులాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ,రాజకీయ, రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలని అలుపెరగని పోరాటం చేసి తమ విలువైన ప్రాణాలను చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ కోసం గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్ తరాలకు త్యాగాలను చరిత్రగా అందిస్తాం. జాతికి నేడు విజయాన్ని సాధించిన వీరులకు మాదిగ జాతి పక్షాన నివాళి అర్పిస్తున్నాం మనం అందుకోసం ప్రతి సంవత్సరం మార్చి 1న మనం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నాం కావున ఈ సంవత్సరం మార్చి 1న అన్ని మండల కేంద్రాల్లో ప్రతి గ్రామంలో గణమైన నివాళి అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండలం మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కిష్టప్ప మాదిగ మాజీ సర్పంచ్ నర్సింలు మాదిగ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు భీమప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అంజిలప్ప మాదిగ బాలకృష్ణ మాదిగ, దామర్ చెడ్ గ్రామా కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ ఆర్ ఎన్ వై



**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):** ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శేరిలింగంపల్లి నల్లగండ్ల లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ జెసిఐ సికింద్రాబాద్ వాకర్స్ టౌన్, జెసిఐ ఇండియా రైస్ అప్ 2025 వారి ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ లోని జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్పొరేటర్ తో పాటుగా సుమిత్ గొయల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జెసీఐ ఇండియా, చతుర్వేది జోన్ ప్రెసిడెంట్ జెసీఐ ఇండియా జోన్ 12, వేణు గోపాల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ రీజియన్ సీ జెసీఐ ఇండియా జోన్ 12, హెచ్ జి ఎఫ్, ప్రెసిడెంట్ సుమతి, హెచ్‌జిఎఫ్ సెక్రటరీ క్రాంతి హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ..పేదరికం కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో సిటిజన్స్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు.వైద్య సేవలు అందించడానికి ముందుకు రావాలని కోరారు.అనంతరం జిహెచ్ఎంసీ శానిటేషన్ ఎస్ఆర్పి, ఎస్ఎఫ్ఏ, వర్కర్స్ ను కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం కొండల్ రెడ్డి,రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కుమారి, లక్ష్మి, జయ, అరుణశ్రీ, సాయి, రవి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ




**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే- ఎస్ డి ఎఫ్ నిధులు రూ.2 కోట్ల 56 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే ఆదనపు తరగతి గదులు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ విలేజ్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.78.00 డెబ్బై ఎనిమిది లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టిన అదనపు తరగతి గదులను మండల విద్యాధికారి వెంకటయ్య,కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. శనివారం లింగంపల్లి లోని ప్రభుత్వ పాఠశాల లో మౌళికవసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను ప్రారంభించుకొవడం చాలా సంతోషకరమైన విషయం అని,తరగతి గదుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నేడు అందుబాటులోకి తీసుకువచ్చామని, అధునాతన సకల హంగులతో,కొత్త సొగసును సంతరించుకుంటున్నాయి. చూడముచ్చటైన తరగతి గదులు క్లాస్‌రూంలో డ్యూయల్ డెస్కులు, విద్యుత్తు వెలుగులు పరిశుభ్రమైన టాయిలెట్లు, స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంక్‌లు వంటగదులు భోజనశాలలు వాకింగ్ ట్రాక్‌లు,చుట్టూ ప్రహరీలు ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని పంచిపెడుతున్నాయి.పిల్లల చదువులకు సరికొత్త భరోసాను అందిస్తున్నాయి. నేడు ప్రభుత్వ పాఠశాలు అసలు సిసలు సరస్వతీ నిలయాలుగా రూపుదిద్దుకుంటున్నాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాల వసతుల తో ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు అని.ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించడమే ధ్యేయం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కలిపించడం జరిగినదిఅని, మిగతా పాఠశాలలను దశల వారిగా పూర్తి చేసి శేరిలింగంపల్లిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ. రాంకుమార్,డి ఈ.కలిముద్దీన్,ఏ ఈ. శ్యామ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :** ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండ దండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరుతూ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం, సోదరులు పెద్ద ఎత్తున శనివారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో రమేష్‌ని కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల వద్ద అవసరమైన విద్యుత్తు, తాగునీరు రహదారులు, పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగనివ్వబోమన్నారు. ప్రభుత్వ సహాయంతో పూర్తిస్థాయిలో అన్నిసౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు ఘన నివాళి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 01 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు మాదిగ రిజర్వేషన్ కోసం అమరులైన వ్యక్తులకు ఘనంగా ఘన నివాళి అమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుమార్, కొత్తపల్లి చెన్నయ్య, మాసయ్య, ప్రభు, శివకుమార్, మహేష్ కుమార్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## తండాల అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున కాంగ్రెస్ ప్రభుత్వం

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ మార్చి ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం లోని మంతన్ గోడ్ తండా సేవాలాల్ గుడి దగ్గర తండాలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం తో ఎస్డిఎఫ్ ఎనర్జీ ఎస్ 7 లక్షల నిధుల మంజూరు అయిన ఇట్టి నిధులతో శనివారం రోజు సీసీ రోడ్డు పనులకు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ తండాల అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్క తండా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని ఆయన పేర్కొనారు. మండలంలోని అన్ని తండాలకు మరియు గ్రామాలకు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు బన్సీలాల్ గోపాల్ భాబ్లు ప్రసాద్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ ఏఎంసి డైరెక్టర్ హనుమంతు నరేష్ రాథోడ్ మరియు నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనది..!

- మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం..!
- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**నందిగామ, మార్చ్ 01(ప్రజాజ్యోతి):** డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండల పరిధిలోని ఇమ్మలనర్వ గ్రామంలో శనివారం లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రామ్ రాజ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. అనివ్యాధులకు ఉచిత మందులతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్ దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, రంగాపూర్ రవీందర్ గౌడ్, మహిపాల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రోత్ ఎక్స్ 2025 సమ్మిట్‌ను ప్రారంభించిన ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబు

- తెలంగాణను ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యమని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు





**శేరిలింగంపల్లి,మార్చి 01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య యొక్క ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కమిటీ ,మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో గో డిజిటల్ గ్రో బిజినెస్ అనే థీమ్‌తో గ్రోత్ ఎక్స్ 2025 సమ్మిట్‌ను నిర్వహించింది. కృత్రిమ మేధ యుగంలో దాని అభిరుద్ధి కోసం సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది.గ్రోత్ ఎక్స్ 2025, మొదటి ఎడిషన్ వేదికలో ముక్యంగా జ్ఞాన భాగస్వామ్యం, వ్యాపారం, భాగస్వామ్యాలు, లీడ్ జనరేషన్ మరియు ఆదాయ అవకాశాల కోసం నిర్వహించబడింది.గ్రోత్ ఎక్స్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీ డి. శ్రీధర్ బాబు మరియు తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,భవానీ ఐఏఎస్.భారత ప్రభుత్వంలోని వాణిజ్య & పరిశ్రమల మంత్రిత్వ శాఖలోని డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ కూడా హాజరయ్యారు.ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ... డిజిటల్ ఆవిష్కరణలు వేగంగా అభిరుద్ధి చెందుతున్నాయి మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమలు కూడా ముందుకు సాగాలి. మన పరిశ్రమలను మనం మార్చుకోవాలి, సాంప్రదాయ విధానాలు పనిచేయవు. అదే సమయంలో, ఈ ప్రయాణంలో సవాళ్లు ఉన్నాయి, ముఖ్యంగా ఎం ఎస్ ఎం ఈ లు, ఎస్ ఎం ఈ లకు.వారికి అనేక పరిమితులు ఉన్నాయి, మూలధనం లేకపోవడం, మార్పు భయం, అవగాహన లేకపోవడం మరియు తయారీ సవాళ్లు మొదలైనవి.తెలంగాణ జాతీయ వృద్ధి రేటుతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ వేగంతో అభివృద్ధి చెందుతోంది. మా సాఫ్ట్‌వేర్ ఎగుమతులు కూడా ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. జాతీయ సగటు వృద్ధి 8% కాగా, తెలంగాణ 17.98% గా నమోదు చేసింది అని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు %ఇ% వాణిజ్యం (ఐ %ఇ% సి) సమాచార సాంకేతిక ఐటి విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, జాగ్గిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు %ఇ% ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి. నారాయణం, ఇతరులను వారు చేసిన వృద్ధికి మరియు సమాజానికి అసాధారణమైన సేవకు వారు చేసిన కృషికి ఆయన ఈ సందర్భంగా సత్కరించి అభినందనలు తెలిపారు.గ్రోత్‌ఎక్స్ 2025 సంస్థ చైర్ పంకజ్ దివాన్,తెలంగాణ,హైదరాబాద్ మాచార సాంకేతికత,ఆవిష్కరణలకు రాక్‌స్టార్‌లు అన్నారు.తెలంగాణ ప్రభుత్వ ఆశాజనక భవిష్యత్ చొరవలను ఆయన ప్రశంసించారు.ఈ శిఖరాగ్ర సమావేశం ప్రభుత్వం %ఇ% విధాన నిర్ణేతలు, పరిశ్రమ, పెట్టుబడిదారులు, స్టార్టప్‌లు, విద్యాసంస్థల సంగమం అని ఆయన అన్నారు. డిజిటల్ తయారీ, ఏ ఐ, డేటా, గోప్యత, కస్టమర్ మరియు వృద్ధి, నైపుణ్యం, ప్రతిభ వంటి అంశాలు సమ్మిట్‌లో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమములో సమ్మిట్‌లో భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ లోని మెయిటీ స్టార్టప్ హబ్ సీఈవో పన్నీర్‌సెల్వం మదనగోపాల్, ఎమర్జింగ్ టెక్, పిడబ్ల్యుసి భాగస్వామి రాజేష్ దుడ్డు, జాగ్గిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు %ఇ% ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి నారాయణం, అనిర్బన్ ముఖర్జీ, లీడ్ పార్టనర్ ఈ వై ఇండియా హైదరాబాద్క్మ వైస్ ప్రెసిడెంట్ %ఇ% హెడ్ - మెంబర్‌షిప్ %ఇ% ఔట్రీచ్ శ్రీకాంత్ శ్రీనివాసన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రవి కుమార్, శ్రీ కెకె మహేశ్వరి, సీనియర్ పి వీ, పివి,ఎఫ్ టి సి సి ఐ మాజీ అధ్యక్షులు, ఎం సి సభ్యులు, ఐ టి స కమిటీ సహ అధ్యక్షులు మరియు సభ్యులు బాల పెద్దిగారి, సివ అనిరుధ్ రావు, మనీష్ గుప్తా,లలిత్ శర్మ, శీతల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు..

సుల్తానాబాద్,మార్చి 01(ప్రజా జ్యోతి): ఇటీవల హైదరాబాదులో విశ్వం ఎడ్యూ టెక్,గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్,వేదిక్ గణిత,స్పెల్ బి రాష్ట్ర స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల వి ద్యార్థులు




పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవ్వగా కే.మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి,ఎం రితన్య ఐదో తరగతి విద్యార్థిని,ఎం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి ఉత్తమ ప్రతిభకనబరిచి ఈనెల రెండవ తేదీ ఆదివారం హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ అబాకస్, స్పెల్ బి పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం, గణితంపై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, మార్చి1(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా చొప్పదండిలో నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధుల కేటాయించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు.పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ఖని లో కేంద్ర బడ్జెట్ పై వర్క్షాప్

గోదావరిఖని , మార్చి 1 (ప్రజాజ్యోతి) గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2025-26 అవగాహన,ప్రభావం అనే అంశంపై వర్క్షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ




యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సంపత్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత భారత్ సాధన దృష్ట్యా వ్యవసాయం,చిన్న కుటీర పరిశ్రమలు,పెట్టుబడులు, ఎగుమతుల అనే నాలుగు అంశాలపై ప్రధానంగా బడ్జెట్ లో దృష్టి సారించారని పేర్కొన్నారు.విత్త లోటును తగ్గించుకొని మౌలిక సదుపాయాల కల్పన,పరిశోధన,అభివృద్ధిపై పెట్టుబడులు పెడితే భారత్ త్వరలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల,మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఆర్.గోపాలకృష్ణ,డాక్టర్ ఏ.లక్ష్మినారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా,అర్థ శాస్త్ర విభాగాదిపతి బి.తిరుపతి,ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ సవిత,సుబ్బారావు,డాక్టర్ ఆంజనేయులు,డాక్టర్ శారదా,శ్రీదేవి,కిరణ్మయి,అజయ్,రామకృష్ణ పాల్గొన్నారు.

## పన్ను బకాయిలు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

చొప్పదండి, మార్చి1(ప్రజా జ్యోతి): పట్టణంలోని మున్సిపల్ పన్ను బకాయిదారులు తమ బకాయిలు వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు శనివారం ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సంవత్సరం 2024 - 25 ఈనెల 31 తో ముగుస్తున్నందున పన్నులు చెల్లించి రసీదు పొందాలన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు, అడ్వర్టైజ్మెంట్ ఫీజు బకాయి దారులు పన్నులు చెల్లించాలని విస్తృతంగా ప్రచారం చేశామని పేర్కొన్నారు. డిమాండ్ నోటీసులు, ఫ్లెక్సీలు, మైకానౌన్స్మెంట్, పత్రికా ప్రకటనల ద్వారా పలుమార్లు తెలియజేశామని అన్నారు.



ఇప్పటికైనా పన్నులు వెంటనే చెల్లించాలని, లేదంటే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్ ను విధుల నుండి తొలగించాలి

### భూపాలపట్నం రైతు గుజ్జుం దేవేందర్ రెడ్డి కుటుంబానికి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం 5 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇప్పించ

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి మార్చి1( ప్రజా జ్యోతి): ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన రైతు గుజ్జుం దేవేందర్ రెడ్డి కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఆర్నకొండలో మండల బిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దీనిపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకోవాలన్నారు. దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయిందని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం 2023 లో గాని 2024 లో కానీ రైతు భీమా పథకం లో అతని పేరు నమోదు చేయటంలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఆపదలో రైతు కుటుంబాల ను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమా పథకం పరిహారం అందక అతని కుటుంబం ఆర్థిక ఇక్కట్లలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యానికి చొప్పదండి



ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదని అన్నారు. ఆకస్మాత్తుగా సదరు రైతులు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు దిక్కెవరని ప్రశ్నించారు.బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించని తెలంగాణ వ్యవసాయ కమిషనర్ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ ,గోపు వెంకట్ రెడ్డి , శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

- ఎన్.పి.ఏ ను 1% లోపు తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు
- వి-హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు 100 మహిళలను ఎంపిక చేయాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు
- డి.ఆర్.డి.ఏ, సే సిబ్బంది పని తీరు పై సంబంధిత డి.పి.ఎం.లు, లు, ఏపీ.ఎంలి
- లితతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి -01 : జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90% మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10% బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34% ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1% లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72% నుంచి 80% పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్,



గ్యాస్ ఏజెన్సీ , డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు . ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యల పై పోరాడండి...

- **ప్రజలంతా మన వైపే ఉన్నారు....**
- **కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటా**
- **కష్టపడి పని చేస్తే రాబోయే అన్ని ఎన్నికల్లో విజయం మనదే**
- **నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమలాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై విసుకు చెందిన తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదని, వాటి అమలు కోసం ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నియోజకవర్గ మొత్తం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అసెంబ్లీ



ఎన్నికల్లో తనకోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారికి ఏ ఆపద వచ్చిన తాను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఇకపై రాబోయే ప్రతి ఎన్నికల్లో నాయకులంతా కష్టపడి పనిచేస్తే విజయం తప్పక మనదే అవుతుందన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి అండగా ఉంటూ రాబోయే ఏ ఎన్నికలోనైనా వారందరి కోసం ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి రావు, సత్యనారాయణ రావు, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు లక్ష్మణ్ రావు, నవీన్ కృష్ణప్రసాద్ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలతో పాటు కమలాపూర్ మండలంలోని ఉప్పలపల్లి,ఉప్పల్, దేశరజ్ పల్లి, కాన్పర్తి, చంబున్ పల్లి,భీంపల్లి, కన్నూర్, కొత్తపల్లి, గుండెడ్, మర్రిపల్లి, మర్రిపల్లి గూడెం, వంగపల్లి, పంగిడిపల్లి, గూడూరు, అంబాల,శ్రీరాములపల్లి, గునీపర్తి, మాదన్నపేట్, శనిగరం, గోపాల్ పూర్, లక్ష్మిపూర్, నెరేళ్ళ, కమలపూర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలు...

జమ్మికుంట, మార్చి1, ( ప్రజాజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో శనివారం మధ్యప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ సేవాసమితి నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నసీరుద్దీన్ మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లా బసంత్ నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి(ఐఏఎస్) జన్మదిన వేడుకలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూనే ఆలయ ఫౌండేషన్ సంస్థను స్థాపించి పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సాయం అందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సమ్మెట సదానందం, నేరెళ్ల రఘుపతి, మేకల గణేష్, కొండపాక అశోక్, అబ్బరవేన రాజు, కొంగల కుమార్, ఇంగిలే రామారావు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆర్జీవన్ లో 110 శాతం బొగ్గు ఉత్పత్తి

**వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలి**

**సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్**

గోదావరిఖని , మార్చి 1 (ప్రజాజ్యోతి) 2025-26 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరిలో సింగరేణి ఆర్.జి 1 ఏరియాలో 110 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్ జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.3,84,800 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,22,869 టన్నులు సాధించినట్లు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి వరకు 44,92,400 ఉత్పత్తి లక్ష్యానికి గాను 42,21,765 టన్నులతో 94% శాతం ఉత్పత్తి సాధించామని,చైతన్యయాత్ర లో భాగంగా ఆర్ జీవన్ జిడికె 11 ఇంక్లైన్ లో ఉత్పత్తి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మికులకు దిశానిర్దేశం చేసినట్లు గుర్తు చేశారు.చైర్మన్ ఇచ్చిన స్ఫూర్తితోనే ఉత్పత్తి లక్ష్యాలను కార్మికులు అధిగమించినట్లు చెప్పారు.ఫిబ్రవరి 19న ఒక రోజు 2800 టన్నుల రోజు వారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను రికార్డు స్థాయిలో 5600 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డ్ సృష్టించినట్లు జిఎం వెల్లడించారు.ఇదే స్ఫూర్తితో సి.ఎస్.పి లో ఒకరోజు 4 నుండి 5 రేకులను రవాణా చేశామని,రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు తాగు నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున ఉద్యోగులు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిఎం కోరారు.ప్రత్యామ్నాయ మార్గం కోసం మూసివేసిన మేడిపల్లి ఉపరితల గని క్వారీలో స్టోర్ అయిన నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.సామాజిక భాధ్యత,స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువకులకు జీవనోపాధి కల్పించేందుకు స్థానిక తిలక్ నగర్ లో స్కిల్ డెవలప్ సెంటర్ లో (ఆర్ డి ఎస్ డి ఈ) రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలఫ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ద్వారా ఆర్క్అండ్ గ్యాస్ వెల్డింగ్ నెల రోజుల శిక్షణ పొందిన 30 అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశామని,విద్యతో పాటు వృత్తి శిక్షణలో కూడా నేర్చుకున్న వారికి జీవితంలో ఇది ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈ సర్టిఫికెట్స్ పొందిన అభ్యర్థులు పలు పరిశ్రమ గాని ఎక్కడైనా సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని జీవనోపాది పొందే అవకాశం ఉందని జిఎం తెలిపారు.జి.డి.కే ఓసి 5 ల్యాండ్ ఇష్యూస్ లలో సహకరిస్తున్న పరిసర గ్రామాల రైతులకు జిఎం కృతజ్ఞతలు తెలిపారు. వారి భూములకు సంబందించిన చెల్లింపులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామని,త్వరలో పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు.రామగుండం ఏరియాలోని నిరుద్యోగ యువకులు ఉద్యోగ అవకాశాలు లేదా ట్రైనింగ్ కోసం ఆసక్తిగల వారు జివిటిసి లో సంప్రదించాలని జిఎం సూచించారు.ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు 1837 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయ్యారని,1556 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించామని,141 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకున్నారని,14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇచ్చామని,ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1711 మందికి లబ్ధి చేకూరినట్లు లలిత్ కుమార్ వివరించారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజాజ్యోతి)

సున్నపురాళ్ల తండా లో బట్టు దేవకి, జమున లకు సంబంధించిన నివాసపు గుడిసె



లకు కరెంటు షాక్ తో దహనం అవ్వడంతో సహృదయంతో స్పందించి నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా2000/- రూపాయలు బట్టలు దుప్పట్లు 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రామారెడ్డి మండల మాజీ జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి రగోతం రెడ్డి సల్మాన్, బట్టు బాబురావు, గణేష్. బీర్ సింగ్. కుమ్మరి శంకర్ పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళు లర్పించిన రాష్ట్ర కార్యదర్శి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు మాదిగ అమరవీరులకు శనివారం వెళ్లడానికి నివాళు లర్పించారు. పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మాదిగల ఐక్యవేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ మనమెంత మనకంత వర్గీకరణ విషయంలో మన వాటా మనకు రావాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో



జరుగుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ లక్షడప్పులు వేల గోతుల కార్యక్రమాలు చూసి వర్గీకరణము అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణ మాదిగలకు సముచితంగా లేదన్నారు. మాదిగలకు సరైన వర్గీకరణ అయ్యేంతవరకు నిరంతరం కొట్లాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ పాల్వంచ మండల అధ్యక్షుడు బట్ట నరేష్, బాబు, దేవయ్య, రాజల్లం తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):

నగరంలోని కరీమాబాద్ లోని బ్రిలియంట్ హై స్కూల్ లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వారి ప్రతిభతో బయోలాజికల్, ఫిజికల్ సైన్స్, రోబోటిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, హాంటెడ్ హౌస్ మొదలైన దాదాపు 40 సైన్స్ ప్రాజెక్టలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిట్ అసిస్టెంట్



ప్రొఫెసర్ రమ, స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి, చంద్రగిరి కౌశిక్, వన్ లెర్న్ గ్రూప్‌కు చెందిన ఎస్ఆర్ అకడమిక్ కన్సల్టెంట్ లు ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ హై స్కూల్ డైరెక్టర్ బండి అవినాష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యలో సైన్స్ చాలా ముఖ్యమైనది. విద్యార్థులకు టెక్నిక్‌ల సారాంశంతో విజ్ఞానం పెంచడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బండి వీరన్న, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ సతీష్ , ఇంచార్జి మమత, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరమార్శ

టేకుమట్ల మార్చి 01 ప్రజాజ్యోతి న్యూస్ :

బహుజన సమాజ్ పార్టీ టేకుమట్ల మండల అద్యక్షులు సంగి రవివర్మ తాత



మండలంలోని గర్మిళ్లపల్లి వాస్తవ్యుడు మోరె చంద్రయ్య ఇటివల అనారోగ్యం తో మరణించారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఇసి మెంబర్ సంగి రవి,బహుజన సమాజ్ పార్టీ జిల్లా అద్యక్షులు పోన్న%శీ% బిక్షపతిగౌడ్, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేశ్,సారయ్య పాలుగోన్నారు.

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సిఎం

హైదరాబాద్,మార్చి1(ప్రజాజ్యోతి): యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి. కార్డు దరఖాస్తు
- సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ. లు యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలి
- మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి.... నూతనంగా యూ.డి. ఐ.డి. కార్డులు జారీ
- యూ.డి.ఐ.డి. కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగ పడతాయి
- యూనిక్ డిజేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి. నెంబర్ జనరేట్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి




అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏడిఎం, సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి. దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. సదరం సర్టిఫికెట్ నుంచి యూ.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యూ.డి.ఐ.డి. కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ. డిజెబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉ ఒడేలా చూడాలని, క్యాంపు ఏర్పాటు సందర్భంగా దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో చేయుత పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యమే ఘటనకు కారణం

### శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

### టన్నెల్ వద్ద పరిశీలించిన బిజెపి శ్రేణులు

నాగర్ కర్నూల్ మార్చ్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎస్ ఎల్ బి సి టన్నెల్లో ఉన్నత అధికారుల ప్రభుత్వా నిర్లక్ష్యం వల్లే సర్వంగంలో సంఘటన చోటు చేసుకుందని శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద బిజెపి శ్రేణులు శాసనసభ్యులు సందర్శించి టన్నెల్ వద్ద సంఘటనకు సంబంధించి ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి ప్రసన్న వివిధ ఏజెన్సీల అధికారులతోకలసి పరిశీలించారు. అనంతరం పలు విషయాలను ఎన్ఆర్ఎఫ్ అధికారి శాసన సభ్యులకు టీబీఎం మిషన్ పూర్తిగా ధ్వంసం అయిందని సంఘటన ప్రాంతంలో చిక్కటి బురదలో మూడు మీటర్ల లోతులో మృతదేహాలు ఉన్నట్టు తద్వారా సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నామని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభాపక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ సొరంగంలో దుర్ఘటన చోటు చేస్తుందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సాయక చర్యలను వేగవంతం చేసి మృతదేహాలను వెలికి తీయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. పూర్తిగా ఈ ఘటన మంత్రుల బాధ్యత రహితం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే సొరంగం లోపల మృతి చెందారని వ్యాఖ్యానించారు. అదేవిధంగా సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ టన్నెల్లో కూరుకుపోయిన టీబీఎం మిషన్ శకలాలు చిక్కటి బురద మృతులకు తీయడానికి పెద్ద సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో సొరంగంలో ఇలాంటి సంఘటనలు పున్నారావతం కాకుండా చర్యలు చేపట్టి పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు



పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, పైడి రాజేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి నాయకులు మంగ్యా నాయక్, ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, రాష్ట్రనాయకుడు మండి కారి బాలజీ,గంగి శెట్టి నాగరాజు,శ్రీను నాయక్,రంగినేని రవీందర్,బలమురి జానకి, ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**-నందులాల్ సేవలు మరువలేనివి**

**-సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ సుజీత్ కుమార్**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 1.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని,పోస్ట్ మాస్టర్ నందులాల్ సేవలు మరువలేనివని కామారెడ్డి పోస్టల్ డిపార్ట్మెంట్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ అధికారి సుజీత్ కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఉద్యోగి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.కామారెడ్డి పట్టణ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన నందులాల్ విది నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ప్రతి ఉద్యోగికి మనసు నొప్పివ్వకుండ ఉ ఒడేవాడాన్నారు. సమయ పాలనలో ముందుండే వాడని ఉదయం 8





గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 8,9 గంటలకు అతని పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెల్లె వాడని ఆయన సేవలను కొనియాడారు.ప్రతి ఉ ద్యోగి అతనిని అదర్శంగ తీసుకోవాలన్నారు.31 సంవత్సరాలు సుదీర్ఘకాలం పోస్టల్ డిపార్ట్ మెంట్ వివిధ హెూదాల్లో విధులు నిర్వహించి సేవలందించిన నందులాల్ ను ఆయన అభినందించారు.విదినిర్వంలో నందులాల్ కు సహకరించిన అతని బాగస్వామి సరళ కు అతనికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాస్టర్ దేవిసింగ్, ఎస్పియంలు రాజేందర్ రెడ్డి, ఉపేందర్,డివోవిఎ సురేష్, రాజు,ట్రెజరర్ రాజేందర్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్లు బలరాజ్ గౌడ్,జీలాని,అతని కుటుంబ సబ్యులు సెంట్రల్ ఎక్సైజ్ రిటైర్డ్,సిఐ ఏ రాజన్న,రిటైర్డ్ అసిస్టెంట్ ఆడిట్ అధికారి శారద,రిటైర్డ్ ఏచ్ఎం రాజయ్య,రిటైర్డ్ వ్యవసాయ అధికారి శకుంతల,రిటైర్డ్ రైల్వే టీఎక్సఆర్ రామచందర్,పోస్టల్ ఉద్యోగి సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

## నారాయణ పేటను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి

### తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో బుచ్చయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:

నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని యన్. బుచ్చయ్య





తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోనీ మాగనూర్ ప్రాంతంలో గంజాయి సాగు జరుగుతుందనే సమాచారం ఉందని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కేవలం పోలీసు శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో డ్రగ్స్ నివేదంపై ఎప్పటి కప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆయా కార్యక్రమాల వివరాలను తెలియ పర్చాలన్నారు.అన్ని శాఖల అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని అయన ఆదేశించారు.జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం వాల్ పోస్టర్ లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డియస్పి లింగయ్య, ఆర్డీఓ రాంచందర్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డియిఓ గోవిందా రాజన్,ఆర్టీఓ మేఘ గాంధీ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..



స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్తీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాండూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వరకు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హెూ మం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

## సజీవసమాధి..

మొదటిపేజీ తరువాయి..

ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని



తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉ ఒదని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్

మొదటిపేజీ తరువాయి..

జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967